Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 211 విశాఖపట్నం, 03 జూన్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ భూ కుంభకోణాలపై సిట్ నివేదిక బయట పెట్టండి

### గవర్నర్‌ను కోరిన ఎంపీ జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మారుస్తోందని, చర్యలు తీసుకోవాలని ఎంపీ జీవీఎల్ ఫిర్యాదు

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత 9 ఏళ్లుగా విశాఖపట్నంలో భూకబ్జాలపై పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్‌ని కలిసిన బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించారు. విశాఖ భూ కుంభకోణాలపై ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం, గత టీడీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రెండు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలను రహస్యంగా ఉంచాయని జీవీఎల్ అన్నారు. గత టీడీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 2017లో సిట్‌ను ఏర్పాటు చేసిందని, అది 2018లో భారీ నివేదికను సమర్పించిందని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కూడా 2019లో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిందని, ఈ సిట్ తన నివేదికను సెప్టెంబర్ 2021లో సమర్పించిందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు గవర్నర్‌కు సమర్పించిన లేఖలో పేర్కొన్నారు. రాజకీయ నాయకుల (మిగతా 2లో)

## దివికేగిన మరో అవయవదాత

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తగ్గకుండా ఎన్నో అత్యాధునిక సర్జరీలు చేసి అనేక మైలురాయులకు కేంద్రమైన విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరో మైలు రాయి చేరుకుంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు సేకరించి రాష్ట్రంలోని తొలి ప్రభుత్వ ఆసుపత్రిగా రికార్డ్ నమోదు చేసింది. సాధారణంగా బ్రెయిన్ డెడ్ కేసులు కార్పొరేట్ ఆసుపత్రిలో మాత్రమే అవయవాలను సేకరించడం జరుగుతుంది .కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాసుపత్రి అయిన విమ్స్ నందు శుక్రవారం బ్రెయిన్ డెడ్



పి. చంద్రకళ

అయిన ఒక మహిళ నుంచి అవయవాలను సేకరించారు.

**మహిళ నుంచి నాలుగు అవయవాలు సేకరణ**

శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి చంద్రకళ (32) గత నెల 31వ తేదీన తీవ్ర తలనొప్పితో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. వైద్యం నిమిత్తం ఆమెను విమ్స్ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. న్యూరో సర్జరీ వైద్యులు ఆధ్వర్యంలో ఆమెకు వైద్య పరీక్ష నిర్వహించగా తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. రక్తస్రావం తగ్గించడానికి వైద్య బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ నియంత్రణలోకి రాకపోగా శరీరంలోని ఒక్కొక్క అవయవము పనిచేయటం మానేస్తున్నాయి. దీంతో వైద్య బృందం గురువారం (మిగతా 2లో)

## గడపగడపకు ఘన సత్కారాలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు వైసీపీ పాదయాత్రలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేశ్ ఆధ్వర్యంలో సుమారు 2000 మంది నాయకులు కార్యకర్తలు పాదయాత్ర నిర్వహిస్తూ 6, 7వార్డు లు ప్రజల సమస్యలే కాకుండా గ్రామంలో అనేకమంది నిరుపేదలు ,వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందక పోతే స్థానిక నాయకులు అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో భాగంగా ఎంపీపీ గజ్జలపు మనికుమరి తన ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేశ కి,మార్కెట్ యార్డ్ చైర్ మాన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్‌పీటీసీ సుర్ల గిరిబాబు ,గ్రామ సర్పంచ్ ఎల్.సుజాతకు ఎంపీపీ మణికుమారి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా స్థానికలు ఎమ్మెల్యే, మార్కెట్‌యార్డ్ చైర్మన్‌లకు గజమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిహెచ్ బుల్లి ప్రసాద్ వైసీపీ మండల నాయకుడు లెక్కల సత్యనారాయణ , మైనారిటీ కమిటీ డైరక్టర్ బేగం (జ్యోతి) ఏరియా ఆస్పత్రి డైరక్టర్ అరుగుల్ల రాజు బాబు అనేకమంది పాల్గొన్నారు.

## తెదేపా అధికారంలో ఉంటే 2020 నాటికి పోలవరం పూర్తయ్యేది: చంద్రబాబు



**అమరావతి:** తెలుగు ప్రజలు ఎక్కడున్నా అగ్రస్థానంలో ఉండాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం నిరంతరం తెదేపా శ్రమించిందన్నారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. ఏపీలో రెండో తరం సంస్కరణలు తీసుకొచ్చామని వివరించారు. దేశానికి దశ దిశ నిర్దేశించిన వ్యక్తి పీవీ నరసింహారావు అని..1991లో పీవీ ఆర్థిక సంస్కరణలకు నాంది పలికారన్నారు. అలాంటి వ్యక్తి తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. తెలుగుజాతి పునర్నిర్మాణానికి కృషి చేయాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు.

"నాడు సమైక్యాంధ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశా. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు (మిగతా 2లో)

## ఫుడ్‌కోర్టు ప్రాంతంలో కమిషనర్ పరిశీలన

### శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నాల్గవ జోన్ పరిధిలోని సెంట్రల్ పార్క్, రామనగర్, గవర్నర్ బంగ్లా, జిల్లా పరిషత్ జంక్షన్, మహారాణిపేట ద్రోణం రాజ్ సర్కిల్, తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాత్రి పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా దృష్టి సారించాలని ఆదేశించారు. ఫుడ్ కోర్ట్ ప్రాంతంలో శానిటేషన్ పరిశీలించి బడ్డీలు కింద ఉన్న వ్యర్ధాలను (మిగతా 2లో)

## టిఎస్ఆర్ కాంప్లెక్స్ వాటర్ ట్యాంకులను మేయర్ తనిఖీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి తాగునీటి విభాగపు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె టిఎస్ఆర్ కాంప్లెక్స్ లో ఉన్న తాగునీటి ట్యాంకులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల నుండి "టెలికాన్ఫరెన్స్", "స్పందన" లలో తాగునీటి భాగంపై అధికంగా రంగు మారిన నీరు వస్తున్నాదని, నీరు నుండి వాసన కూడా వస్తున్నదని ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా టిఎస్ఆర్ కాంప్లెక్స్ లోని మంచినీటి ట్యాంకులను పరిశీలించామని తెలిపారు. ప్రజల నుండి తాగునీటి శుభ్రతపై చాలా ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రతి ట్యాంకును శుభ్రపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. అలాగే మంచినీటి విభాగంలో ప్రజలకు అందించే నీటిని పరిశీలించామని తెలిపారు. చాలా చోట్ల వివిధ రంగులలో తాగునీరు సప్లై అవుతుందని, కొన్ని ప్రాంతాలలో నాచు వస్తుందని ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది అని అన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచుచున్నందున (మిగతా 2లో)

## అమృత తుల్యం సేంద్రీయ వ్యవసాయం

సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించే పంటల ద్వారా లభించే ఆహారం అమృత తుల్యమని, రోగాలను దరి చేరనివ్వదని పండిట్ రవి శంకర్ గురూజీ శిష్యులు దార్లపూడి రవి తెలియజేశారు. శుక్రవారం విశాఖ నగరంలో గాదిరాజు ప్యాలస్‌లో సేంద్రీయ వ్యవసాయ రైతుల పంటల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో విజయనగరం జిల్లా రేగిడి అమదాలవలస మండలం గుల్లపూడి గ్రామానికి చెందిన ఆదర్శరైతు దార్లపూడి రవి తమ సేంద్రీయ మరియు ప్రాకృతిక వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన శాలను ఏర్పాటు చేశారు. సాంప్రదాయ వైదిక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన దార్లపూడి రవి మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై అనంతరం సుమారు 20 ఏళ్లు సిమ్మెంట్ పరిశ్రమలో ఉన్నత అధికారిగా పనిచేసి, వ్యవసాయం పట్ల అసక్తితో 2015లో సేంద్రీయ వ్యవసాయం చేపట్టారు. విద్యాధికుడైన దార్లపూడి రవి వ్యవసాయం పట్ల గల మక్కువతో, ప్రజలంతా అత్యుత్తమమైన, విషరహితమైన, రసాయనరహితమైన ఆహారం స్వీకరించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశ్యంతో పండిట్ రవిశంకర్ గురూజీ నిర్వహిస్తున్న సేంద్రీయ వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ శిక్షణ పొంది ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాలలోని రైతాంగానికి సేంద్రీయ వ్యవసాయంలో మెళకువలు నేర్పిస్తూ, అగ్రగామి విత్తనాలను రూపొందిస్తూ ప్రకృతి మాత ముద్దు బిడ్డగా వేలాది మంది అభిమానం చూరగొన్నారు. ఈ సందర్భంగా విశాఖ సమాచారమ్ ప్రతినిధి ఆయనతో ప్రత్యేకంగా సంభాషించగా అనేక అసక్తికరమైన విషయాలను దార్లపూడి రవి తెలియజేశారు.

ప్రశ్న : సేంద్రీయ వ్యవసాయం లాభదాయకమేనా ?

**జవాబు** : ప్రత్యేక పద్ధతులలో తగినంత పెట్టుబడితో తగినంత విస్తీర్ణంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తే రసాయన ఎరువుల ఆధారిత వ్యవసాయం కంటే లాభదాయకమే గాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుంది.

ప్రశ్న : మీరు ప్రస్తుతం ఎన్ని ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు ?

**జవాబు** : నేను ఆరు ఎకరాలలో వ్యవసాయం చేస్తూ అనేక పరిశోధనలు కూడా చేస్తున్నాను. మిశ్రమ వ్యవసాయం ద్వారా పురాతన సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రకృతి ప్రసాదించిన పక్షులు, సాలె పురుగులు, వానపాములు వంటి వాటిని ఆకర్షించి నేలను సారవంతంగా చేయడమే కాకుండా పక్షుల ద్వారాను, సాలె పురుగుల ద్వారాను పరపరాగ సంపర్కం జరిగేలా చూసి తద్వారా ఫలితాలను సాధిస్తున్నాను.

ప్రశ్న : మీరు పండించే పంటలలో ప్రత్యేకతలు ఏమిటి ?

**జవాబు** : నేను వరి వంగడాలలో చిట్టిముత్యాలు, ఎర్ర బియ్యం, నల్లబియ్యం వంటి అత్యధిక పోషకాలు కలిగిన విత్తనాలను తయారుచేసి తద్వారా విలువైన ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నాను. నల్లబియ్యం కిలో రూ.300, చిట్టిముత్యాలు కిలో రూ.150, ఎర్రబియ్యం కిలో రూ.150 చొప్పున విక్రయించడం వలన పంటలకు తగినంత విలువ లభిస్తోంది. ఇవే కాకుండా రకరకాల వరివంగడాలను, చిరుధాన్యాలను, పప్పుధాన్యాలను తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు వంటి వాటిద్వారా అమృత తుల్యమైన ఆహారాన్ని అందిస్తున్నాను.

ప్రశ్న : ఈ వ్యవసాయంలో మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి ?

**జవాబు** : ఈ వ్యవసాయానికి పెట్టుబడి ప్రధానలోపంగా ఉంది. రైతులకు కనీసం ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టి, సేంద్రీయ ఎరువుల ద్వారా భూమిని సారవంతం చేసి, క్రమక్రమంగా పంటలలో దిగుబడిని అధికం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అయితే రైతుల వద్ద తగినంత పెట్టుబడులు లేకపోవడం, అప్పు ఇచ్చిన బ్యాంకులు గాని, ప్రైవేటు వ్యక్తులు గాని తగినంత సమయం ఇవ్వకుండా బలవంతంగా వసూళ్లు చేయడం పెద్ద సమస్యగా ఉంది.

ప్రశ్న : ఈ సమస్యకు పరిష్కారం ఏ విధంగా లభించవచ్చు ?

**జవాబు** : నగరాలలో ప్రజలు సేంద్రీయ ఆహార పదార్థాల విలువను తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం కూడా వివిధ రకాలుగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. అధికారులు కూడా ఎంతో శ్రద్ధ తీసుకొని రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ రోజు ప్రారంభమై ఆదివారం సాయంత్రం వరకు జరుగనున్న ఈ ప్రదర్శనను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. అయితే ఒక్కొక్క దుకాణానికి 20వేలు చొప్పున చెల్లించడం రైతులకు కష్టంగా ఉంది. నగరంలో సేంద్రీయ ఆహార పదార్థాల వినియోగదారులు ఒక సహకార సంఘంగా ఏర్పడి, రైతులకు వడ్డీలేని రుణాలు అందిస్తూ, పెట్టుబడికి లోటులేకుండా ప్రోత్సహిస్తూ, రైతుల నుండి సరసరమైన ధరలకు ఆహారపదార్థాలు స్వీకరించి వాటిని వినియోగిస్తుంటే ఈ వ్యవసాయం మూడు పువ్వులు, ఆరు కాయలుగా పరిఢవిల్లుతుంది.

ప్రశ్న : నగరాలలో సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఇండ్లపై డాబాలలో కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవాలనుకునే వారికి మీ సలహా ఏమిటి ?



ఆదర్శ సేంద్రీయ వ్యవసాయదారుడు
దార్లపూడి రవి

**జవాబు** : సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి గలవారికి మేము తగినంత శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. వ్యవసాయ కళాశాలల విద్యార్థులకు కూడా సేంద్రీయ వ్యవసాయంలో మెళకువలపై నేను పాఠాలు చెప్తున్నాను. ఆసక్తిగలవారు కనీసం 20 మంది ఒక్కొక్క సమూహంగా ఏర్పడి సేంద్రీయ విధానంలో మొక్కల పెంపకంపై శిక్షణ కావాలనుకుంటే సెల్: 8639456848 లేదా 9490566555 నెంబరుకు సంప్రదిస్తే తగిన విధంగా సహకారం లభిస్తుంది. మా వద్ద పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ఇంటింటికి పంపించే ఏర్పాటు కూడా ఉంది. మధుమేహ రోగులు, ఇతర రకాల వైద్యం పొందుతున్న వారు ఇటువంటి ఆహారపదార్థాలను స్వీకరిస్తే వారికి ఎంతో బలం మరియు సత్వర రోగ నివారణకు అవకాశం ఉంటుంది.

ఇంటర్వ్యూ : వీరభద్రరావు
సెల్: 9393949345

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు కృషి చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రెవిన్యూ, పోలీస్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్ట అమలుకు కృషి చేయాలని కాకినాడ రెవిన్యూ డివిజన్ అధికారి బీవి రమణ అన్నారు.



లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై డివిజన్ స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం శుక్రవారం ఉదయం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి కాకినాడ రెవిన్యూ డివిజన్ అధికారి బీవి రమణ..వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, శిశు విద్యా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. కాకినాడ డివిజన్ పరిధిలో చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితరాలకు సంబంధించిన వివరాలు సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో బీవి.రమణ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్ట అమలుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన మొత్తం 101 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో 10 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్, మే నెలల్లో కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో 12 డెకాయ్ ఆపరేషన్లు, 50 ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. డివిజన్ స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీ, యుపీహెచ్‌సీల స్థాయిలో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి స్కానింగ్ సెంటర్లలో ఫిర్యాదుకు సంబంధించి 1800-425-3365 టోల్‌ఫ్రీ నంబరు, స్కానింగ్ ధరల పట్టికను తప్పని సరిగా ప్రదర్శించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా మూడు స్కానింగ్ సెంటర్లను ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరిగిందని, బాలికల సంరక్షణకు గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వాములను చేయాలని ఆర్‌డీవో బీవీ రమణ సూచించారు. సమావేశంలో డీఐఓ డా ఐ.ప్రభకర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.కృష్ణారావు, జీజీహెచ్ రేడీయాలజీస్టు డా.ఇందిర శైలజా, పిఠాపురం పీడియాట్రిషన్ డా.ఎం కీర్తి ప్రియ, ఎసీడీపీవో పెద్దాపురం ఎ.జ్యోతి, ఎన్‌జీవో ప్రతినిధి కె.సింహాద్రి, తాళ్ళరేవు, పిఠాపురం సీడీపివోలు పీ.మాధవి, ఎస్.కే.దుర్గాదేవి తదితరులు హాజరయ్యారు.

# శరవేగంగా జరుగుతున్న కంచర్ల షూటింగ్



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ నేతృత్వంలో గ్రామీణ వాతావరణంలో తెరకెక్కుతున్న కంచర్ల చిత్రం శరవేగంగా విశాఖ దబంద గ్రామంలో జరుగుతున్న నేపథ్యంలో చిత్ర బృందం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపకార గ్రూప్ చైర్మన్ ఎస్.ఎస్.ఎల్.ఎస్ క్రియేషన్స్ అధినేత ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టు ఆకరి షెడ్యూల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ చిత్రం లోని ఆరు పాటలు ఉంటాయని రెండు పాటలు విదేశాల్లోని రెండు పాటలు, గోవాలో రెండు , కులుమనాలి లోను చిత్రీకరణ ఉంటుందని ఈ చిత్రం తప్పక విజయం సాధిస్తుందని తెలియజేస్తూ జులై 1న చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఆడియో ఫంక్షన్ జరుగుతుందని . చిత్రానికి వచ్చిన వసూళ్లలో 10 లక్షలు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగిస్తామని 15 లక్షలు విశాఖ నగరంలోని కళాకారుల సంక్షేమానికి వినియోగిస్తామని అదేవిధంగా తూర్పు నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్కూల్ తరహాలో ఒక పాఠశాలను అలాగే కళాశాలను నిర్మిస్తామని తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తామని తెలియజేశారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ ఏకకాలంలో నాలుగు చిత్రాలు తమ బ్యానర్ పై జరగడం సంతోషమన్నారు. నటిస్తానంటే తనపై నమ్మకం ఉంచిన తన తండ్రికి ధన్యవాదాలు తెలుపుతూ తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి చిత్రం నిధులను ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. చిత్ర దర్శకుడు యాద్ కుమార్ మాట్లాడుతూ నిర్మాత అచ్యుత రావుతో కలిసి పనిచేయడం సంతోషమని ఏ విషయంలోనూ కాంప్రమైజ్ కాకుండా ఖర్చుకు వెనుకాడకుండా సహకరించారని చిత్రకు కథానాయకుడు ఉపేంద్ర అనుభవం ఉన్న హీరోల ప్రతి షాట్ని సింగిల్ టేక్ లో చేశారని,ఈ చిత్రంలో సుమన్ ప్రత్యేక పాత్రలో కనిపిస్తారని చిత్రంలో మీనాక్షి జైస్వాల్ ప్రణతి ఇద్దరు కథానాయకలుగా నటిస్తున్నారని, ప్రతి నాయకుడిగా తెలంగాణకు చెందిన షేర్ , అజయ్ గోస్, బాహుబలి ప్రభాకర్ ముఖ్య తారాగణం గా పేర్కొన్నారు.

# వైకాపా పార్టీ నుండి గోవింద్ సస్పెండ్



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వ వార్డు తాడి గ్రామ కి చెందిన బంతికొరు గోవింద్ ప్రతిపక్ష పార్టీ వాళ్ళతో కలిసి. వైకాపా పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్నాడని ఆరోపణలు రావడంతో శుక్రవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేశారు.

## 'డికేడ్ ఆఫ్ హెల్తీ ఏజింగ్ బేస్‌లైన్ రిపోర్ట్ 2020' నివేదికలో అడల్ట్ ఇమ్యునైజేషన్ ఒకటిగా గుర్తించిన డబ్ల్యూహెచ్ఓ

ఇండియా, (విశాఖ సమాచారమ్): ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం అంటే 'వృద్ధాప్యంలో శ్రేయస్సును అందించే కార్యాచరణ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నిర్వచించింది. ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థనే తమ 'డికేడ్ ఆఫ్ హెల్తీ ఏజింగ్ బేస్‌లైన్ రిపోర్ట్ 2020' నివేదికలో హెల్తీ ఏజింగ్ కోసం అతి ముఖ్యమైన వ్యూహాలలో అడల్ట్ ఇమ్యునైజేషన్ ఒకటిగా గుర్తించింది.

భారత జనాభాలో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతుంది. 2020లో 260 మిలియన్‌లుగా ఉన్న పెద్దవయసు వ్యక్తులు అంటే 50 సంవత్సరాల పైబడిన వ్యక్తులు 2036 నాటికి 404 మిలియన్‌లుగా చేరతారని అంచనా. తద్వారా భారతదేశపు జనాభాలో 27%గా ఉండనున్నారు. వయసు మీద పడితే రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది. వయసు మీద పడిన వ్యక్తులు అతి తీవ్రమైన అంటువ్యాధులు అయిన ఇన్ఫ్లూయెంజా, న్యుమేనియా, సర్పి (హెర్పిస్ జోస్టర్) వంటి వాటి బారిన పడటంతో పాటుగా ఇతర సమస్యలనూ ఎదుర్కోవలసి రావొచ్చు. సర్పి అనేది వైరల్ వ్యాధి. ఇది వయసు మీద పడిన పెద్దలకు రావొచ్చు. ఈ వ్యాధి కారణంగా నొప్పి కలిగిస్తూ ర్యాషెస్ రావడం జరుగుతుంది. ఈ సర్పి వల్ల కలిగే నొప్పి పురుటి నొప్పి కంటే ఎక్కువ ఉంటుంది . కొంతమందికి ఈ నరాల బాధలు ఆఖరకు ఈ ర్యాషెస్ పూర్తిగా తొలగిపోయిన తరువాత కూడా ఉంటుంది. ఈ కారణంగా వారు తమ రోజువారీ పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ కేర్ గివర్లపై ఆధారపడాల్సి రావొచ్చు.

గండికోట రఘు రామా రావు, డెర్మటాలజిస్ట్ సూర్య స్కిన్ అండ్ రీసెర్చ్ సెంటర్, విశాఖపట్నం వారు మాట్లాడుతూ "పెద్ద వయసులో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండటంతో పాటుగా ఆ వయసు వ్యక్తులు ఆరోగ్యవంతంగా, వ్యాధి రహిత జీవితం గడిపేందుకు అడల్ట్ ఇమ్యునైజేషన్ ఒక చక్కటి పద్ధతి. దురదృష్టవశాత్తు, 50 సంవత్సరాలు దాటిన తరువాత అనారోగ్యం కారణంగా తీవ్రమైన అనారోగ్య లక్షణాలు మరియు సమస్యలు కనిపిస్తాయి. ఉదాహరణకు 10 మంది రోగులు , మరీ ముఖ్యంగా 50 సంవత్సరాల వయసు దాటిన వారిని ప్రతి నెలా నేను చూస్తుంటాను.

# ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయానికి పెద్దపీట మంత్రులు అమర్ నాథ్



అనకాపల్లి, కాకినాడ, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ చెప్పారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం లో శుక్రవారం నిర్వహించిన యంత్ర సేవా పథకం రెండవ విడత లో ఆయన రైతులకు ట్రాక్టర్లు, యంత్ర పరికరాలను అందజేసేశారు. మంత్రి మాట్లాడుతూ యంత్ర పరికరాల పంపిణీ లో ప్రభుత్వం గ్రూప్ కు 40 శాతం సబ్సిడీని, 50 శాతం బ్యాంకు ఋణం గా అందజేస్తుందని, 10 శాతం మాత్రమే గ్రూప్ సభ్యులు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దళారీ , అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారునికి చేరాలని, లబ్దిదారుకు మేలుజరగాలని భావించి తక్కువ ధరకే ప్రభుత్వం యంత్ర పరికరాలను అందిస్తోందన్నారు. గత ఏడాది మొదటి విడత యంత్ర పరికరాల పంపిణీ లో 271 గ్రూప్ లకు , రూ.4.61 కోట్ల పరికరాలను అందజేయడం జరిగిందని తెలిపారు. 2వ విడత లో 148 సి.హెచ్.సి లకు 2 కోట్ల 61 లక్షల 99 వేల విలువతో 72 ట్రాక్టర్లు వివిధ యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో మంత్రి జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్కును లబ్ది దారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో 450 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు సబ్సిడీతో విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులకు ఇంకా ఏమైనా కావాలంటే లేదా వారి సమస్యలను 19 0 2 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి గాని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలియజేయవచ్చని చెప్పారు. యంత్ర సేవా పథకం ద్వారా వచ్చిన ట్రాక్టర్లు ఇతర పరికరాలు ఉపయోగించి వ్యవసాయం చేయడం మూలంగా తమకు కలిగిన లాభాలను గూర్చి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, ఎంపీపీ గొర్లి సూరిబాబు ఎంపీటీసీలు జడ్పీటీసీలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం 03-06-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ఠ మాసం

తిథి : శు. చతుర్దశి ఉ. 10.01
నక్షత్రం : విశాఖ ఉ. 05.32
వర్జ్యం : ఉ. 08.25 ల 09.55

# జగన్నాథస్వామి రథయాత్ర మహోత్సవముల పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవములు పోస్టర్ ఆవిష్కరణ ! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం నందు తేది 19-06-2023 నుండి 30-6-2023 వరకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ రథయాత్ర వాల్ పోస్టర్స్ (గోడ పత్రికను) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి ఎమ్మెల్యే రథయాత్ర ఏర్పాట్లు విషయమై క్యూలైన్స్, మెడికల్, వాటర్ సదుపాయాలు కల్పించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా సూచనలు చేస్తూ, ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగేందుకు తాము కూడా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి గారు, ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు,ఆలయ సిబ్బంది ప్రభు ప్రసాద్ మరియు 36 వ వార్డు లో ఉన్న వార్డు ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు అనకాపల్లి మరియు ఆంధ్రప్రదేశ్ ఉసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్ బాపిరాజు గారు జనరల్ సెక్రెటరీ మోహన్ ముత్యాలరావు గారి ఆదేశాల మేరకు ఉసు మార్షల్ ఆర్ట్స్ లో వేసవి ఉచిత శిక్షణ శిబిరం గత నెల రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా చోడవరం సబ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు గారు అతిథులుగా ప్రేమ సమాజం ప్రసాద్ రాజు గారు అర్కు ప్రసాద్ గారు హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో సుమారు 50 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ విశాఖపట్నం కోచ్ ఆర్ వెంకటేష్ పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయిలు)

## విశాఖ భూ కుంభకోణాలపై సిట్ నివేదిక బయట పెట్టండి

స్వార్థ ప్రయోజనాలతో విశాఖలో జరిగిన భూకబ్జాలు, భూకబ్జాలపై సిట్ నివేదికలు రెండూ వెలుగు చూడలేదని ఎంపీ జీవీఎల్ ఫిర్యాదు చేశారు.

ప్రజాప్రయోజనాలు ఎక్కువగా ఉన్నందున, రెండు సిట్‌లు సమర్పించిన సవరించని, ఒరిజినల్ రెండు నివేదికలను వెంటనే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుత మరియు మునుపటి రాష్ట్ర ప్రభుత్వాలలో పారదర్శకత లోపించడం తీవ్రమైన అనుమానాలకు దారితీసింది. భూ కబ్జాదారులకు రక్షణ కల్పించేందుకు, భూ కబ్జాదారులతో అపవిత్రమైన బంధం నుంచి లబ్ధి పొందేందుకు వరుసగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నివేదికలను ఉపయోగించుకుంటున్నాయని ఎంపీ జీవీఎల్ నరసింహారావు తన లేఖలో ఆరోపించారు.

భూ కుంభకోణాలపై రెండు సిట్ నివేదికలను విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్‌ను అభ్యర్థించారు. విశాఖపట్నంలో జరిగిన అక్రమాలు, వాటిపై తీసుకున్న చర్యల నివేదికను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెప్పించుకోవాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పెద్ద ప్రజా ప్రయోజనం చేకూరుతుందని ఎంపీ జీవీఎల్ అభిప్రాయపడ్డారు. సమావేశానంతరం ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తోందని, ఈ విషయంలో తగిన జోక్యం చేసుకోవాలని కోరినట్లు గవర్నర్‌కు తెలియజేసినట్లు తెలిపారు.

ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మాజీ సైనికుల సంక్షేమానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని గవర్నర్‌ను కోరానని, ఈ విషయాన్ని పరిశీలిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని తెలిపారు.

## దివికేగిన మరో అవయవదాత

చంద్రకళను బ్రెయిన్ డెడ్ గా ధ్రువీకరించారు. బ్రెయిన్ డెడ్ విషయం తెలుసుకున్న విమ్స్ డైరెక్టర్ జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాంబాబు మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించారు. దీంతో ఆమె నుంచి రెండు కిడ్నీలు, రెండు కళ్ళను సేకరించారు.

**నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు**

చంద్రకళ నుంచి సేకరించిన అవయవాలతో నలుగురు జీవితాలలో కొత్త వెలుగులు రానున్నాయి. ఆమె నుంచి సేకరించిన రెండు కిడ్నీలను రెండు ఆస్పత్రులకు చెరొక కిడ్నీ కేటాయించగా రెండు కళ్ళను ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రికి కేటాయించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం ఆ అవయవాలను అవసరమైన రోగులకు కేటాయించారు.

**ఘన వీడ్కోలు**

మరణించిన తరువాత కూడా నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన చంద్రకళ మృతదేహానికి విమ్స్ ఆస్పత్రి సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహానికి సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆస్పత్రి సిబ్బంది పూలజల్లుతూ ఘన వీడ్కోలు పలికారు.

**అనుమతి పొందిన నెల రోజుల్లోనే**

బ్రెయిన్ డెడ్ వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించేందుకు విమ్స్ ఆస్పత్రికి ఏప్రిల్ 26వ తేదీన అనుమతులు రాగా. కేవలం నెలరోజులు వ్యవధి లోనే తొలి సర్జరీ చేసి రికార్డు నమోదు చేసింది. అనుమతులు పొంది అతి తక్కువ సమయంలోనే అవయవాలు సేకరించిన తొలి ఆసుపత్రిగా కూడా విమ్స్ రికార్డ్ సృష్టించింది.

**అవయవాల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారు**

రాష్ట్రవ్యాప్తంగా 2900 రోగులు అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని విమ్స్ డైరెక్టర్ జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాంబాబు అన్నారు. అవయవ దానానికి ముందుకు వచ్చిన చంద్రకళ కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. చంద్రకళ కుటుంబ సభ్యుల లాగే బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు కూడా అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరణించిన తర్వాత మరొకరికి పునర్జన్మ నివ్వటం ఎంతో అదృష్టం అని కాబట్టి మూఢనమ్మకాలు వీడి అవయవ దానానికి ముందుకు రావాలన్నారు. అతి తక్కువ సమయంలోనే ఆమె శరీరం నుంచి అవయవాలను సేకరించేందుకు వైద్య బృందం చేసిన కృషిని అభినందించారు.

## తెదేపా అధికారంలో ఉంటే 2020 నాటికి పోలవరం పూర్తయ్యేది: చంద్రబాబు

అందించాం. నాలెడ్జ్ ఎకానమీకి ఐటీ నాంది పలుకుతుందని ఆనాడే చెప్పాం. సంస్కరణలకు సాంకేతిక జోడించి ముందుకు వెళ్లాం. విభజన జరిగిన తర్వాత పరిపాలన, ప్రభుత్వ విధానాల ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా చేశాం. నవ నిర్మాణ దీక్ష పేరుతో నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషిచేశాం. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకెళ్లాం. విభజన వేళ ఏపీకి రూ.1.10 లక్షల కోట్ల అప్పు వచ్చింది. రూ.16వేల కోట్లు లోటు బడ్జెట్ ఉంది. సవాళ్లను అధిగమించి 2029 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. 2029 నాటికి ఏపీ నంబర్ వన్‌గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

నదులు అనుసంధానిస్తే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే వీలు కలుగుతుందని భావించాం. అందులో భాగంగానే రూ.64 వేల కోట్ల ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాం. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తి చేశాం. 2025కి ఫేజ్-1 పూర్తి చేస్తామని సిగ్గు లేకుండా వైకాపా ప్రభుత్వం చెబుతోంది. ప్రాజెక్టు పూర్తవడానికి ఎన్నేళ్లు పడుతుందో చెప్పలేని దుస్థితి ఏర్పడింది. ప్రజల జీవనాడి పోలవరాన్ని సర్వనాశనం చేసి రాష్ట్ర ప్రగతిని, మన భవిష్యత్తును అడ్డుకునే పరిస్థితికొచ్చారు. అదే తెదేపా అధికారంలో ఉండి ఉంటే 2020 జూన్ నాటికి పోలవరం పూర్తయ్యేది.

ఆనాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మనం నెంబర్ వన్‌గా నిలిచాం. 2015లో రెండో స్థానంలో ఉండగా.. 2016, 2017, 2018, 2019 తర్వాత కూడా అగ్రస్థానంలో ఉన్నాం. ఈరోజు ఎఫ్‌డీఏలో రాష్ట్రం అధమ స్థానంలో ఉంది. ఐటీ ఎక్స్‌పోర్ట్స్‌లో 0.02 శాతంగా ఉంది. అదే తెలంగాణ రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రూ.లక్షా 83 కోట్లు. జగన్ పాలనలో యువత నిర్వీర్యం అయిపోయారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. గంజాయి క్యాపిటల్‌గా విశాఖను మార్చారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశాం. ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం" అని చంద్రబాబు వివరించారు.

## ఫుడ్‌కోర్టు ప్రాంతంలో కమిషనర్ పరిశీలన

తొలగించడం లేదని, దుకాణదారులు ఎవరి దుకాణం కింద ఉన్న చెత్తను వారే తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో మూత్ర విసర్జన తో పాటు తినుబండారాల వ్యర్థాలు అక్కడక్కడ పడ వేస్తున్నారని వాకర్స్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా మూత్ర విసర్జన చేయకుండా నిరోధించాలని, ఈ ప్రాంతంలో డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మహారాణి పేట భారతి హాస్పిటల్ వద్ద చెత్త అధికంగా ఉందని వెంటనే శుభ్రం చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశిస్తూ ఇక పై వ్యర్థాలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ద్రోణంరాజు సర్కిల్ అభివృద్ధి పరిచేందుకు పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్ కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ లతో చర్చించారు.

## టిఎస్ఆర్ కాంప్లెక్స్ వాటర్ ట్యాంకులను మేయర్ తనిఖీ

శుక్రవారం, శనివారం మూడు, నాలుగు, ఐదు జోన్లలోని కొన్ని ప్రాంతాలలో తాగునీరు సప్లై ఉండదని అందుకు ప్రజలు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యవేక్షణలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్, సహాయక ఇంజనీరు వెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 03-06-2023

# ధనికుల కాఠిన్యం

పూర్వజన్మ సుకృతంకొద్దీ ధనికులైనవారు ఉదారంగా ప్రవర్తించవలసిందిపోయి కఠినాత్ములుగా వ్యవహరిస్తున్నారు. ఈ సంవత్సరం ఎండలు ప్రజానీకాన్ని దారుణంగా బాధిస్తున్నాయి. గతంలో ఎండాకాలం వచ్చిందంటే ధనికులైన వర్తకులు, జమీందార్లు, దాతృత్వం కలిగినవారు రోడ్లపై పందిళ్లుగాని, నీడ కల్గించే ఏర్పాట్లుగాని చేయడం, మంచినీరు, మజ్జిగ, నిమ్మకాయి, ఉల్లిపాయి వంటి ఉపశమనాలను అందించడం చేసేవారు. ఖాళీ గోనె సంచిలను నిత్యం తడుపుతూ రోడ్లపై పరిచేవారు. మరికొంతమంది సహృదయంతో రాగిజావ, గోధుమ జావ, అరటిపండ్లు, వంటివాటిని అందించేవారు. దేవాలయాలవద్ద, సత్రములవద్ద, రచ్చబండలవద్ద ఇటువంటి కార్యక్రమములు విధిగా నిర్వర్తించేవారు. పెద్దగా ఖర్చు అవ్వకపోయినా ఇటువంటి ఉపశమనములు పొందినవారు దాతలను నిండు మనస్సుతో ఆశీర్వదించేవారు. మరికొందరైతే గొడుగులు, జోళ్లు, తువ్వాళ్లు, టోపీలు వంటివాటిని కూడా ఉచితంగా అందించేవారు.

రానురాను రాజుగుర్రం గాడిద అవుతుంది అన్న చందాన ధనికులలో స్వార్థం విపరీతంగా పెరిగిపోయింది. దానం, ధర్మం అనేపదాలు వారు ఏనాడో మరచిపోయారు. సాటి మనిషి ఆపదలో ఉంటే ఆదుకోవాలనే కనీస జ్ఞానం కరువైంది. బంధువులు, మిత్రులు, ఇరుగు, పొరుగు ఇబ్బందులలో ఉన్నా, తమతో పనిచేసే సిబ్బందికి కష్టం వచ్చినా వారు పట్టించుకోవడం లేదు. గతంలో తాము మరొకరి వల్ల ప్రయోజనం పొందినా కూడా కనీసపు కృతజ్ఞతలు వారు కనబర్చడం లేదు. మరికొన్ని చోట్ల డాబురాయుళ్ల ప్రవేశించి దుకాణ దారుల వద్ద సామాజిక సేవ పేరుతో చందాలు వసూలు చేసి మంచినీళ్లు, మజ్జిగ పంచిపెట్టి పెద్దపెద్ద ఫొటోలు దిగి పత్రికలలో వేయించుకొని ప్రచారం చేసుకుంటున్నారు. దాతలకు, ధనికులకు ఆలవాలంగా ఉన్న ఆధ్యాత్మిక కేంద్రాలు కూడా ఇటువంటి సామాజిక సేవను మరచిపోయాయి. ధనికులు ఇచ్చిన విరాళాలతో స్వామీజీలు విమాన ప్రయాణాలకు, విదేశీ ప్రయాణాలకు అలవాటు పడుతున్నారే గాని మానవసేవను మరచిపోతున్నారు. కోటానుకోట్లు విరాళాలుగా పొందుతున్న అనేక మతాల ధార్మిక సంస్థలు సామాన్యుడికి మంచినీరు అందించే పుణ్యం కట్టుకోవడం లేదు. ఎక్కడికక్కడ ఆధునిక భవనాలు, విలాసవంతమైన కార్లు, సుఖ సంతోషాలే తప్ప, వారికి ప్రజలకు ఇతోదికసేవ చేయాలనే జ్ఞానం మృగ్యమైంది.

గతంలో రోటరీ, లయన్స్ వంటి సంస్థలు సూటు బూటు వేసుకొని మరీ మంచినీళ్లు పంచిపెడుతూ ఫొటోలు దిగి పత్రికలకు పంపించేవి. వారికి ఏమైందో తెలియదుగాని ఈ సంవత్సరం ఎండల్లో వారిజాడ కూడా రోడ్లపై కానరావడం లేదు. ప్రయాణీకులను యథాశక్తి ఛార్జీలతో తారెత్తిస్తున్న ఆర్టీసీ, రైల్వే వంటి ప్రభుత్వరంగ ప్రయాణ సంస్థలు కూడా ప్రజలను వేసవి ఎండల నుండి కాపాడేందుకు యోచించడం లేదు. గతంలో బస్‌లలో స్టెయిన్‌లెస్ స్టీల్ డ్రమ్ములు పెట్టి మంచినీరు అందించేవారు. అలంకారానికైనా ప్రథమ చికిత్స పేరుతో ఒక పెట్టె తగిలించి ఉండేది. ఇప్పుడు మరుగుదొడ్లకు కూడా వినియోగ రుసుము వసూలు చేసుకునే దుస్థితికి ఆర్టీసీ చేరుకుంది. ప్రైవేటు రవాణా వాహనాలకు కఠిన నిబంధనలు విధించే ప్రభుత్వం ఆర్టీసీ విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. ప్రయాణీకులు ఆర్టీసీ ప్రయాణంలో నరకం చవిచూస్తున్నారు. గతంలో డీలక్స్ బస్‌లలో చిన్నచిన్న ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేసేవారు. ఎండను తట్టుకునేందుకు పరదాలు కూడా ఉండేవి. బహుశా ఈ కాలం ప్రయాణీకులకు ఈ విషయం వింతగా అనిపించవచ్చు. తమ నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకునే ఆర్టీసీ ఇప్పుడు పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోకి వెళ్లి మరింత బాధ్యతారహితంగా తయారైంది. ఎక్కడికక్కడ పని జరుపుతున్నారు గాని నాణ్యత పూర్తిగా లోపించింది.

కేంద్రప్రభుత్వం కార్పొరేట్ సామాజిక బాధ్యత పేరిట పెద్దపెద్ద వాణిజ్య సంస్థలు, పరిశ్రమల నుండి కొంత సొమ్ము వెచ్చించి పరిసరాలలోని ప్రజలకు ఇతోధికసేవలు అందించవలసిందిగా ఆదేశించింది. వారు ఆ పనిచేయకపోగా బోగస్ స్వచ్ఛందసంస్థలను ఎంచుకొని వారికి సొమ్ము బదిలీచేసి అందులోసగం మళ్లీ వెనక్కి పొందుతూ సామాజిక సేవను హేళన చేస్తున్నారు. ముఖ్యమంత్రికిచెప్పినా, కలెక్టర్‌కు చెప్పినా, మున్సిపల్ కమిషనర్‌కుచెప్పినా స్పందనలో పదవవంతు కూడా ఫలితాలు సాధించడంలేదు. కార్పొరేట్ల వ్యవహారాలపై తగినంత అధ్యయనం లేదు. ధనికుల విలాసాలకు అంతులేదు, పేదల విలాపాలకూ అంతేలేదు.

# స్పీకర్ తమ్మినేని సీతారాం ను తక్షణమే గవర్నర్ బర్తరఫ్ చేయాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు కమెండోలు లేకపోతే ఫినిష్ అని మీడియా ద్వారా బహిరంగంగా ప్రకటన చేసిన స్పీకర్ తమ్మినేని సీతారాం ను తక్షణమే స్పీకర్ పదవి నుండి బర్తరఫ్ చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు గవర్నర్ కు లికిత పూర్వక ఫిర్యాదు చేశారు. చంద్రబాబు నాయుడు దయ దాక్షిణ్యాలతో చంద్రబాబు నాయుడు ఫోటో తో రాజకీయ పదవులు అధిరోహించి తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన ఊసరవెల్లి తమ్మినేని సీతారాం అని రాజ్యగ పదవిలో ఉండి ఆయన వ్యాఖ్యలు కక్షపూరితంగా కుట్రపూరితంగాఉన్నాయని అన్నారు. ఇటువంటి సంధి పేలాపనలు ఆపడం మంచిదని లేనియెడల ఎన్నుకున్న ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆ విషయాన్ని గుర్తెరగాలని నాగ జగదీష్ హితువు పలికారు. ప్రతిసారి వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం విలువ లేని పత్రిక ప్రకటనలు ఇచ్చి స్పీకర్ స్థానానికే మచ్చ తెస్తున్నారని రాజ్యాంగ పదవిని అనుభవిస్తున్న వ్యక్తి వ్యక్తిగత దూషణలకు పరిమితం అవ్వడం, భారతదేశంలో ఏ రాష్ట్రంలోని శాసనసభ స్పీకర్లు ఇటువంటి వ్యాఖ్యానాలు చేయలేదని హుందాతనంతో మెలగాలని నాగ జగదీష్ సలహా ఇచ్చారు. ఇప్పటికైనా గవర్నర్ స్పందించి వారికి ఉన్న విచక్షణ అధికారాలు ఉపయోగించి స్పీకర్ పదవి నుండి బర్తరఫ్ చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎన్ఐఏ దర్యాప్తు సంస్థ చేత తమ్మినేని సీతారాం వ్యాఖ్యలపై విచారణ చేపట్టాలని నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ కార్యదర్శి బోడి వెంకటరావు కార్యనిర్వక కార్యదర్శి మళ్ళ గణేష్ పాల్గొన్నారు.

# ఎన్టీపీసి సింహాద్రి లో మూడు రోజులు వేసవి శిబిరం




పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టీపీసీ సింహాద్రి సామాజిక & భావోద్వేగ అంశాల ద్వారా వ్యక్తిత్వ వికాసంపై మూడు రోజుల వేసవి శిబిర వర్క్‌షాప్‌ను ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా మరియు దీపికా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజు సిన్హా శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభ సెషన్‌లో హెడ్ ఆఫ్ హెచ్ఆర్ సింహాద్రి, డిఎల్‌సి సీనియర్ సభ్యులు, డిఎల్‌సికి చెందిన మహిళలు మరియు పిల్లలు పాల్గొన్నారు. ప్రారంభ సమావేశానికి డి ఎల్ ఎస్ నుండి పెద్ద సంఖ్యలో సభ్యులు మరియు బాల్ భవన్ నుండి పిల్లలు హాజరయ్యారు.

గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ - 2023 వర్క్‌షాప్‌లో పాల్గొనే బాల్ భవన్ పిల్లలు, డి ఎల్ ఎస్ లేడీస్ మరియు పిల్లల కోసం వేసవి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ సింహాద్రి, అధ్యాపకులు ఫిరోజ్ జాహిద్ ఖాన్ డైరెక్టర్ (ఫిజార్ట్) మాట్లాడుతూ వేసవి శిబిరాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం మరియు సింహాద్రి మహిళలు మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్న ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని వ్యాఖ్యానించారు. . ప్రతి వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసం మరియు మొత్తం జీవితంలో నైపుణ్య విద్యకు పెద్ద ప్రాముఖ్యత ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ వర్క్‌షాప్ పాల్గొనే వారందరికీ తమలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఒక అవకాశం మరియు వర్క్‌షాప్ నుండి గరిష్ట ప్రయోజనాన్ని పొందాలని మరియు వారి జీవితాన్ని మెరుగుపర్చడానికి ఈ వర్క్‌షాప్‌ను సమర్థవంతమైన సాధనంగా మార్చాలని ఆయన పాల్గొనేవారిని కోరారు.

# కంప్యూటర్ యంత్రం.. భవితకు మంత్రం.. ఎస్.రాజారావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పోటీ పరీక్షలు రాయాలన్నా, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి ఎస్.రాజారావు పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కంప్యూటర్ శిక్షణా తరగతులు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే కంప్యూటర్‌పై అవగాహన తప్పనిసరిగా మారిందని, వేసవి సెలవుల్లో ఆట, పాటలపై ఆసక్తి చూపే విద్యార్థులు ప్రస్తుతం ఏ కొంచెం సమయం దొరికినాకంప్యూటర్‌ముందువాలిపోతున్నారన్నారు. కంప్యూటర్ యంత్రం భవితకు మంత్రంగా మారిందన్నారు. కంప్యూటర్ అవశ్యకత పెరిగిన నేపథ్యంలో శ్రీ గౌరీ గ్రంథాలయం 15 ఏళ్లుగా ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కంప్యూటర్ కోర్సుల్లో చేరడం వలన ఇంగ్లీషు బాషపై పట్టు వస్తుందని రాజారావు అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ కంప్యూటర్ బేసిక్స్, ఫండమెంటల్స్, ఎంఎస్-ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్,ఇంగ్లీష్ టైపింగ్, కమ్యూనికేటివ్, టాలీ ప్రైమ్, బేసిక్ అక్కౌంట్స్, అడ్వాన్స్‌డు ఎంఎస్-ఎక్సెల్ మొదలగు అంశాలపై ఏటా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా తరగతుల తుది పరీక్షల పోటీల విజేతలకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), ఉపాధ్యక్షుడు కాంద్రేగుల జగ్గారావు, బొడ్డేడ జగ్గఅప్పారావు, మళ్ల సూరిబాబు, శిక్షకులు పూడి ఇందిర, ఎం.కృష్ణవేణి, షేక్ నిషా పాల్గొన్నారు.

# 12వ వార్డు లో ఆక్రమ తొలగింపు పై వీఆర్ఓ పై దాడి




ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు తోటగరువు , బి ఎస్ ఆర్ నగర్ సర్వేనెంబర్ 55 లో మొల్లి అప్పలరాజు ఆంధ్ర యూనివర్సిటీ ప్రభుత్వ ఉద్యోగి కొండ స్థలాన్ని ఆక్రమించి కొండ తవ్వి పక్కా ఇళ్లు ను నిర్మిస్తుండగా ఆర్ ఐ ప్రవీణ్ , వీఆర్వో సిబ్బందితో కలిసి పనులు నిలిపివేయాలని ఆదేశించగా రెవెన్యూ సిబ్బంది పై అప్పలరాజు కొడుకు దుర్భాషలాడి వి ఆర్ ఓ ను కొట్టాడు. అంతేకాక సిబ్బందిని భయభ్రాంతులు గురిచేస్తూ బెదిరించాడు. ఆర్ ఐ ప్రవీణ్ వివరణ కోరగా గతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు ఈ స్థలాన్ని పరిశీలించామని ఈ స్థలం ప్రభుత్వ స్థలం అని పరిశీలనలో తెలియగానే ఎమ్మార్వో రమణయ్య ఆదేశాల మేరకు ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశామని కొద్దిరోజుల తర్వాత ఆ బోర్డును తొలగించి పక్కా నిర్మాణాన్ని చేపట్టడంతో శుక్రవారం స్థలం వద్దకు వెళ్లామని అక్కడ అప్పలరాజు కొడుకు మా పై దుర్భాషలాడి వీఆర్వో ను కొట్టాడని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై చేయి చేసుకోవడం చట్టరీత్యా నేరమని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# ఏఎల్‌పురం గ్రామంలో పాదయాత్ర ద్వారా గడపగడపకు ఎమెల్యే పర్యటన



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే పెట్ల ఉమా శకర్ గణేష్ భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏ ఎల్ పురం గ్రామంలో 6,7 వార్డులే కాకుండా అనేక ప్రాంతాలలో పాదయాత్ర ద్వారా గడపగడపకు ఎమ్మెల్యే పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కొంతమంది ఇళ్ల స్థలాలు లేవని పెన్షన్ రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని నిజమైన లబ్ధిదారులకు అందేటట్టుగా వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి లక్ష్యంతో తలపెట్టిన గడపగడపకు ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారని దీనిలో భాగంగా అనేకమంది వారి వారి సమస్యలను చెప్పగా వెంటనే పరిష్కరిస్తామని వారు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వ్యవసాయదారులకు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఎం పి పి గజ్జలపు మణి కమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రజకులు నాయి బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం ద్వారా అనేక సహాయ సహకారాలు అందిస్తుందని వాటి అన్నిటినీ కూడా స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ద్వారా నిర్విరామంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు జడ్పిటిసి సుర్ల గిరి బాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని అనేక పథకాలను వైసిపి ప్రభుత్వం లో ప్రజలకు అందుతున్నాయని అదేవిధంగా వాలంటరీ వ్యవస్థ పెట్టి పేద బడుగు వర్గాల పేదలకు అనేక విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఘనత వైసీపీ అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ బుల్లి ప్రసాదు గ్రామ సర్పంచ్ లోచల సుజాత ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ ఆరుగుళ్ళ రాజబాబు మైనారిటీ డైరెక్టర్ బేగం జ్యోతి అనేకమంది వైసీపీ కార్యకర్తలు సుమారు2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వైయస్సార్ యంత్ర సేవా పథకంలో రైతుల గ్రూపుకు ట్రాక్టర్



పరవాడ, (విశాఖ సమాచారమ్): వైఎస్సార్ యంత్ర సేవా పథకం లో భాగంగా అనకాపల్లి మున్సిపల్ గ్రాండ్ లో శుక్రవారం జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలంలో ఐదు గ్రూపులకు యంత్ర పరికరాలను, వాడ చీపురుపల్లి గ్రామ రైతుల గ్రూప్ కు ట్రాక్టర్ ను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోన రామారావు , మండల వైస్ ఎంపీపీ భూస అప్పల రాజు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ చంద్రావతి , అనకాపల్లి డి.సి.సి.బి బ్యాంకు మేనేజర్ రజని , ఏఈఓ ఎం. నరసింహ మూర్తి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు కోరుకొండ వెంకట రమణ, గుండు సాధూరావు, కుంద్రపు తాతాజీ, గెడ్డం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# విలియం హార్వే వర్ధంతి.(జూన్ 3)



విలియం హార్వే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వైద్యశాస్త్రవేత్త.గుండె పనిచేసే తీరును,శరీరంలో రక్తప్రసారం జరిగే పద్ధతిని చాలా సంవత్సరాల క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకులైనారు విలియం హార్వే .ఈనాడు హృదయం గురించి అందరికి తెలుసు.రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగుతున్నారు.అదే 16 వ శతాబ్దం నాడైతే గుండె గురించి తెలుసుకునేందుకు దేవుని ఒక్కనికే సామర్థ్యం ఉందని విశ్వసించేవారు.అలాంటి నమ్మకాలు ఉన్న వ్యవస్థలోంచి ఉదయించి మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెతో పోల్చిచూపి శాస్త్రబద్ధంగా అందచేసిన ఘనత విలియం హార్వే కె దక్కుతుంది.ఆధునిక శరీర ధర్మ శాస్త్రం -ఫిజియాలజీకి పితామహునిగా పిలిచే విలియం హార్వే 1578 ఏప్రిల్ 1 న ఇంగ్లాండ్ లో ఫోక్ స్టోన్ లో సంపన్న మైన పట్టణ మేయర్ కు పదిమంది సంతానంలో ఒకడిగా జన్మించారు.పదిహేనవ ఏట కేంబ్రిడ్జి లోని సైన్స్ కాలేజ్ లో చేరి 1602 లో వైద్యశాస్త్ర పట్టాపుచ్చుకున్న హార్వే ఆనాటి ఇంగ్లాండ్ రాజు మొదటి చార్లెస్ ఆస్థాన వైద్యులైయ్యారు. ఆనాటి కి రక్తప్రసారం గురించి వాడుకలో ఉన్న అభిప్రాయాలు వీరికి రుచించలేదు.ఆనాటి అభిప్రాయం-గుండె నుండి బయలుదేరిన రక్తం,రక్తనాళాల్లో అటూఇటూ ప్రవహించి హరించుకుపోతుంది., గుండెకు చేరాడు.కానీ 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషి యన్స్‌లో ఉపాధ్యాయులైన తర్వాత ఆ విషయం నిగ్గుతేల్చాలని హార్వే భావించారు.జంతువుల రక్తప్రసారం పరిశీలించి నాడి కొట్టుకోవడమంటే గుండె కొట్టుకోవటమేనని తెలుసుకున్నారు.ఆ తరువాత మనుషుల మృతదేహాలను పరిశీలించి-గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని తెలుసుకున్నారు.మనిషి గుండె నిమిషానికి ఎన్నిసార్లు కొట్టుకుంటుందో,ఎంత రక్తాన్ని పంపు చేస్తుందో కూడా చెప్పగలిగారు.1628 లో ఏన్ అనటామికల్ ఎక్స్ రసైజ్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ లివింగ్ థింక్స్ అని రక్తప్రసారం మీద,1651 లో ఎక్స రసైజస్ ఆన్ ది జెనరేషన్ ఆఫ్ అనిమాల్స్ అని పిండాభివృద్ధి మీద పుస్తకాలు ప్రచురించారు.1657 జూన్ 23 న వీరు మరణించారు.వీరి పరిశోధన ఫలితాలే నేటికి వైద్యరంగం ఉపయోగించుకుంటోంది.

జె.వి.ప్రమోద్ కుమార్,
పైడిమెట్ట,9490833108.

# గాదిరాజు ప్యాలెస్‌లో ఆకర్షణీయంగా సేంద్రీయ ఉత్పత్తుల ప్రదర్శన



# చెరుకు రసంతో మచ్చలేని చర్మం, మెరిసే జుట్టు సొంతం



అందం, ఆరోగ్యం అంటే ఇష్టం లేని వారు ఎవరు ఉంటారు. మనం ఏ చేసినా ఈ రెండింటి కోసమే. అయితే మనం తీసుకునే చాలా ఆహారాల వల్ల మనం అందం, ఆరోగ్యాన్ని బాగు చేసుకోవచ్చు. ముఖ్యంగా మచ్చలేని చర్మం కావాలన్నా, మెరిసే జుట్టు కావాలన్నా చెరుకు రసం తాగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల చర్మం, జుట్టు కాంతివంతంగా తయారవుతుందట. కేవలం తాగడమే కాదండోయ్ చర్మంపై, జుట్టుపై రాసుకుంటూ మసాజ్ చేయడం వల్ల మరిన్ని అద్భుత ఫలితాలను అందుకోవచ్చని చెబుతున్నారు.

ఈ మధ్య చెరుకు రసంతో అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారుట. కాస్మొటిక్ రంగంలో చెరుకు రసానికి ఉన్న డిమాండ్ గణనీయంగా పెరిగిపోయింది. ఫేస్ మాస్కుల నుంచి హెయిర్ ట్రీట్ మెంట్ లు, హైడ్రేటింగ్ చేయడం వరకు దీన్ని వాడుతున్నారట. అయితే చెరుకు రసం వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

**1. మొటిమలు, మచ్చలను తొలగిస్తుంది:**

చెరకు రసంలోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. చెరకులో ఉండే ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు.. చర్మంపై పేరుకుపోయిన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. అలాగే సెబమ్ ను కూడా మాయం చేస్తుంది. చెరుకు రసంలో ఉండే సహజ ఆమ్లాలు రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడం, అదనపు నూనె ఉత్పత్తిని తగ్గించడం, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ వంటివి ఏర్పడకుండా నిరోధించడంలో ముందుటాయి.

**2. తేమ మరియు హైడ్రేట్:**

చెరకు రసం చర్మానికి అద్భుతమైన సహజ మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. ఇందులోని అధిక గ్లైకోలిక్ యాసిడ్ కంటెంట్ తేమను నిలుపుకోవడంలో సహాయపడుతుంది. చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే చర్మం పొడి బారకుండా చేస్తుంది. రెగ్యులర్ అప్లికేషన్ ఫ్లాకీ స్కిన్, డల్‌నెస్, రఫ్ ప్యాచ్‌ల వంటి సమస్యలను ఎదుర్కోవడంలోనూ సహాయపడుతుంది.

**3. వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది:**

చెరకు రసంలో ప్రొటీన్లు, మినరల్స్, ఐరన్, జింక్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు ఫ్రీ రాడికల్ డ్యామేజీని నివారిస్తుంది. చెరకు రసంలో ఉండే విటామిన్ ఏ, సీలు ఆక్సీకరణ ఒత్తిడిని నివారిస్తాయి. ఇది మొహంపై ఏర్పడే గీతలు, ముడతలు, వయస్సు పెరుగుతున్నట్లుగా వచ్చే మచ్చల రూపాన్ని తగ్గించడంలో సహాయ పడుతుంది. యవ్వన మరియు ప్రకాశవంతమైన ఛాయను ప్రోత్సహిస్తుంది.

**4. గాయాలను నయం చేస్తుంది:**

చెరకు రసంలో గాయం నయం చేసే గుణాలు ఉన్నాయి. ఇది రికవరీ ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయ పడుతుంది. విటామిన్ సీ తో సహా చెరకు రసంలో ఉండే సహజ యాంటీఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు వాపును తగ్గించడంలో, కణజాలాన్ని బాగు చేయడంకో కీలక పాత్ర పోషిస్తాయి. ఏవైనా చిన్న దెబ్బలు తగినా, చర్మం కట్ అయినా, గాయాలు లేదా చర్మపు చికాకులను తగ్గించుకునేందుకు చెరకు రసాన్ని వాడొచ్చు. నేరుగా గాయాలపై చెరుకు రసాన్ని పూస్తే ఫలితం ఉంటుంది.

**5. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుంది:**

చెరకు రసం జుట్టును హైడ్రేట్ చేస్తుంది. అలాగే కండిషన్ చేస్తుంది. చుండ్రుతో పోరాడటానికి సహాయ పడుతుంది. జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. చెరకు రసంలో ఉండే విటామిన్లు, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు వంటి పోషకాలు జుట్టు కుదుళ్లకు అవసరమైన పోషణను అందిస్తాయి. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో చెరుకు రసం ముఖ్య పాత్ర పోషిస్తుంది. జుట్టు తంతువులకు షైన్, మృదుత్వాన్ని ఇస్తుంది. చెరకు రసంలో ఉండే సహజ ఆమ్లాలు స్కాల్ప్ యొక్క pH స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయ పడతాయి.

# బరువు తగ్గాలన్నా డయాబెటిస్, బీపీ కంట్రోల్ కావాలన్నా ఇవి రోజూ తినండి!



ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎటువంటి ఆహార పదార్థాలను తినాలి? తినే ఆహారం విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఉండాలి. ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినప్పుడు, ఆహారం వల్ల ఎటువంటి ప్రయోజనాలు కలుగుతాయనేది అర్థం చేసుకున్నప్పుడు అందుకు తగ్గట్టుగా మన ఆహారం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజూ నానబెట్టిన బాదం పప్పును ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు. బాదం పప్పు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతో పాటు అనేక వ్యాధులను తగ్గించటంలో ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. నానబెట్టిన బాదం పప్పు తో ప్రతి రోజును ప్రారంభించడం వల్ల అనేక విధాల లాభాలు ఉన్నాయి.

బాదం పప్పులు ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు బాదం పప్పును తినడంతో రోజును ప్రారంభిస్తే వారి షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి. అంతేకాదు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గాలనుకుంటే నానబెట్టిన బాదం తో మీ రోజును ప్రారంభించాలని కూడా చెబుతున్నారు. నానబెట్టిన బాదం పప్పులు మొత్తం జీర్ణక్రియను సులభతరం చేసి మన శరీరంలో జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తాయి.

మన శరీరానికి కావలసిన పోషకాలను ఇస్తాయి. మెదడుకు టానిక్ లాగా పనిచేస్తాయి. కేంద్ర నాడీ వ్యవస్థ సరిగా పని చేసేలాగా బాదంపప్పు చేస్తుంది. బాదం పప్పులు నిత్యం తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నానబెట్టిన బాదం పప్పులలో ప్రొటీన్స్, పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. కాబట్టి గుండె ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయి. బాదం పప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ ని కంట్రోల్ లో ఉంచడంలో కీలకంగా పనిచేస్తాయి.

నానబెట్టిన బాదం పప్పులు అధిక పొటాషియం, తక్కువ సోడియం ఉండటంవల్ల అది అధిక రక్తపోటును కూడా నియంత్రిస్తుంది . మలబద్ధకాన్ని నివారించడానికి కూడా ప్రతిరోజూ బాదం పప్పులు తినడం ఉపయోగపడుతుంది. చర్మ సంరక్షణకు, రోగనిరోధక వ్యవస్థను బలపరచడానికి బాదంపప్పులు బాగా ఉపయోగపడతాయి.

# వంటగది కోసం ఈ వాస్తు చిట్కాలను అనుసరించండి



పరిశుభ్రత ఎక్కువగా ఉండే ఆ ఇంట్లో లక్ష్మి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని చెబుతారు. శుభ్రమైన ఇంటి వాతావరణం కూడా సానుకూలంగా ఉంటుంది. ఇంటిలోని ప్రతి మూల ప్రత్యేకంగా ఉన్నప్పటికీ, వంటగదిలో లక్ష్మీ దేవితో పాటు అన్నపూర్ణ మాత కూడా నివసిస్తుంది.

మిగిలిన గదుల్లాగే మనం కూడా వంటగదిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చిన్న చిన్న విషయాలను మార్చుకోవడం ద్వారా మన ఇంటి ఆనందాన్ని కాపాడుకోవచ్చు. మీ ఇంట్లో ధనం మరియు ధాన్యాల కొరత ఉండకూడదని మీరు కూడా కోరుకుంటే, ఖచ్చితంగా క్రింద ఇవ్వబడిన ఈ సాధారణ చర్యలను అనుసరించండి.

**సరైన దిశలో జాగ్రత్త వహించండి :** మీ వంటగది సరైన దిశలో లేకుంటే, మిమ్మల్ని ఎల్లప్పుడూ వ్యాధులు చుట్టుముడతాయి. ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది, కాబట్టి వంటగది ఎల్లప్పుడూ సరైన దిశలో నిర్మించబడటం ముఖ్యం. మీరు మీ వంటగదిని సౌత్ ఈస్ట్ జోన్‌లో చేసుకోవాలి.

**విండో ఈ దిశలో ఉండాలి :** వంటగదిలో తూర్పు దిశలో కిటికీ ఉంటే, అది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ దిశ నుండి వంటగదిలోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుంది. ఉదయాన్నే వంటగదిలో సూర్యకాంతి పడటం చాలా మంచిదని చెబుతారు.

**ఇలా వంట చేయండి :** వంటగదిలో తప్పుడు దిశలో ఆహారాన్ని వండడం కూడా హానికరం అని నిరూపించవచ్చు. అటువంటి పరిస్థితిలో, వంట చేసేటప్పుడు, మీ స్థానం ఎల్లప్పుడూ తూర్పు వైపు ఉండాలి.

**ఇక్కడ ఫ్రిజ్, మైక్రోవేవ్ మరియు మిక్సర్ ఉంచండి :** వంటగదిలో ఫ్రిజ్, మైక్రోవేవ్, మిక్సర్ గ్రైండర్ మొదలైన అనేక ఎలక్ట్రానిక్ వంటగది ఉపకరణాలు ఉన్నాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, ఈ వస్తువులను ఉంచడానికి సరైన దిశ కూడా ఉంది. మీరు సౌత్ ఈస్ట్ జోన్‌లో మిక్సర్‌ను ఉంచవచ్చు. మరియు ఫ్రిజ్‌ను నార్త్ వెస్ట్ జోన్‌లో ఉంచవచ్చు. మీకు కావాలంటే, మీరు నార్త్ వెస్ట్ జోన్‌లో వంటగది వెలుపల ఫ్రిజ్‌ను ఉంచవచ్చు. ఇది మీకు అదృష్టాన్ని కలిగిస్తుంది.

**ఇది పాత్రలకు సరైన స్థలం :** పాత్రలను ఉంచడానికి, ముఖ్యంగా పెద్ద పాత్రలను ఉంచడానికి ఎల్లప్పుడూ వెస్ట్ లేదా సౌత్ వెస్ట్ జోన్‌ను ఎంచుకోండి, ఇది సరైన దిశ.


**పొరపాటున కూడా వంటగదిలో ఈ రంగు వేయవద్దు :** అవును, వంటగదిని పెయింటింగ్ చేసేటప్పుడు, మీరు రంగులను కూడా చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఎరుపు వంటి చాలా ముదురు రంగులను పొందడం మానుకోండి. ఇది కాకుండా, మీరు నలుపు మరియు గోధుమ రంగు పెయింట్ చేయకుండా ఉండవలసి ఉంటుంది. నిమ్మకాయ పసుపు, పాస్టెల్ గ్రీన్ మొదలైన రంగులను ఎంచుకుంటే ఆహ్లాదకరమైన ఫలితం కూడా లభిస్తుంది.

**టాయిలెట్ పైన ఎప్పుడూ వంటగదిని నిర్మించవద్దు:** మన దేశంలో ధాన్యాన్ని కూడా దేవుడిగా భావిస్తారు. దీన్ని ఎలా మెచ్చుకోవాలో తెలిసిన వారు, దేవుడు కూడా వారి పట్ల సంతోషిస్తాడు. అటువంటి పరిస్థితిలో, ఇంటి వంటగది ఆలయం కంటే తక్కువ కాదు, కాబట్టి పొరపాటున కూడా టాయిలెట్ పైన లేదా క్రింద వంటగది చేయవద్దు.

**మీ ముందు కత్తి మరియు చెంచా ఉంచవద్దు :** వండేటప్పుడు కత్తులు, స్పూన్లు కావాలి కానీ వాటిని ఎప్పుడూ మనముందు ఉంచుకోవాలని కాదు. మీరు ఇలాంటి వాటిని లోపల ఉంచాలి.

**విరిగిన వస్తువులను వెంటనే తొలగించండి :** మీ వంటగదిలో పాత పగిలిన పెట్టెలు, ఏదైనా విరిగిన పాత్రలు మొదలైన అనేక పనికిరాని వస్తువులు పేరుకుపోయినట్లయితే, మీరు వెంటనే మీ వంటగది నుండి అలాంటి వాటిని విసిరేయాలి. అలాంటివి ఇంట్లో ప్రతికూలతను తెస్తాయని నమ్ముతారు.

# అరటి టీ ఎప్పుడైనా తాగారా?



అరటితో టీ...వినడానికి వింతగా ఉందా. అవును అరటితో తయారు చేసిన చాయ్ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉబ్బరం, అసిడిటి వంటి సమస్యలకు అరటీ చాయ్ తో చెక్ పెట్టవచ్చు.

అరటిపండు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పండ్లలో ఒకటి. ఇది ఏడాది పొడవునా అందుబాటులో ఉంటుంది. గ్యాస్ట్రోనమీ ప్రపంచంలో బహుముఖ పదార్థం కోసం చేస్తుంది. అరటిని పండు రూపంలో తినవచ్చు. లేదంటే పచ్చి అరటిని కూరగాయల రూపంలో ఆహారంలో చేర్చుకోవచ్చు. అరటి పూలు, ఆకులు, కాండాలతో కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఎన్నో పోషకవిలువలు ఉన్నాయి. పండ్లను జీరో-వేస్ట్ వంటకి సరైన ఉదాహరణగా చెప్పవచ్చు. అరటిపండులో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, అనేక ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్లతో నిండి ఉంటుంది. ఇవన్నీ కలిసి జీర్ణక్రియ, మొత్తం పోషణను పెంచుతాయి. బరువు తగ్గడం, గట్ ఆరోగ్యం, ఎసిడిటి, ఉబ్బరంతో బాధపడేవారికి అరటితో తయారు చేసిన చాయ్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

**అరటి టీ గురించి:** అరటి టీని కొంతమంది పండుతో తయారు చేస్తే..మరికొంత మంది పచ్చి అరటి పండుతో తయారు చేస్తారు. అరటిని నీటిలో వేసి ఉడికించి..దానికి కొన్ని మసాలా దినుసులను జోడిస్తారు. అరటిలో పిండిపదార్థాలు, నీటిలో కరిగే కొన్ని పోషకాలు ఉండటం వల్ల అజీర్తతో సమస్యతో బాధపడేవారికి చక్కటి ఎంపిక అని చెప్పవచ్చు.

**అరటిపండు టీ మీ గట్ ఆరోగ్యానికి మంచిదా?** అరటి టీలో పొటాషియం, మాంగనీస్, కాపర్, విటమిన్ బి, ఎలక్ట్రోలైట్స్ ఉన్నాయి. ఈ పోషకాలు మీ శరీరంలోని ద్రవ సమతుల్యతను నియంత్రిస్తాయి, మెరుగైన జీర్ణక్రియ ప్రోత్సహిస్తాయి, ఇవి మీ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉబ్బరం, అజీర్ణం, క్రమరహిత ప్రేగు కదలికలతో సహా వివిధ సమస్యలను నివారిస్తాయి. అరటిపండును ఉడకబెట్టడం వల్ల ఫైబర్ విచ్ఛిన్నం కావడానికి కూడా సహాయపడుతుంది, శరీరం అన్ని పోషకాలను సులభంగా గ్రహించేలా చేస్తుంది.

కడుపు ఉబ్బరాన్ని నివారించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి అరటి టీని ఎలా తయారు చేయాలి?

**అరటి టీని తయారు చేయడానికి కావల్సిన పదార్థాలు.**

నీరు, అరటి, దాల్చిన చెక్క పొడి.

ఈ రెసిపీ కోసం పచ్చి అరటిని ఉపయోగించాము. అరటిపండును బాగా శుభ్రం చేసి, తొక్కతో ముక్కలుగా కోయాలి. ఇప్పుడు ఒక బాణలిలో నీటిని మరిగించి, అందులో తరిగిన అరటిపండును వేయండి. పై తొక్కలు రాలడం, నీరు రంగు మారడం వరకు ఉడకనివ్వండి. పూర్తయిన తర్వాత, రుచి కోసం కొద్దిగా దాల్చిన చెక్క వేసి కాసేపు అలాగే ఉంచండి. చివరగా, టీని వడకట్టి తాగొచ్చు.

**అరటిపండు టీ త్రాగడానికి ఉత్తమ సమయం ఎప్పుడు?**

అరటిపండు టీ త్రాగడానికి ఉత్తమ సమయం పడుకునే ముందు. ఇది మంచి రాత్రి నిద్ర కోసం మీ శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, మరుసటి రోజు మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఆరోగ్యానికి మంచిదని అతిగా తాగకూడదు. మితంగా తీసుకోవడం మంచిది.

# పిల్లలకు ఏదైనా యాంటీబయాటిక్ ఇచ్చే సమయంలో ఈ తప్పులు అస్సలు చేయకూడదు



కొన్నిసార్లు మీ బిడ్డ అనారోగ్యంతో ఉన్నప్పుడు, వైద్యుడు అతనికి త్వరగా కోలుకోవడానికి యాంటీబయాటిక్‌ను సూచిస్తాడు. కానీ కొన్నిసార్లు పిల్లలకు యాంటీబయాటిక్స్ అవసరం లేదు. కాబట్టి మీ పిల్లలకు యాంటీబయాటిక్స్ ఎప్పుడు అవసరమో మీరు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**ఇన్ఫెక్షన్ అంటే ఏమిటి?** క్రిముల వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది. అవి తరచుగా మనం తాకిన వస్తువులపై కనిపిస్తాయి. సూక్ష్మక్రిములు మన ముక్కు, నోరు లేదా కళ్లతో సంబంధంలోకి రావచ్చు, కొన్నిసార్లు ఇతరుల నుండి వ్యాపిస్తాయి.వైరస్లు, బాక్టీరియా అనేవి రెండు సాధారణ రకాల జెర్మ్స్. జలుబు, ఇన్ఫ్లుఎంజా (ఫ్లూ), మరియు కొన్ని చెవి ఇన్ఫెక్షన్లు వైరస్ల వల్ల కలిగే సాధారణ అంటువ్యాధులు. బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లలో గొంతు నొప్పి, మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, కొన్ని చెవి ఇన్ఫెక్షన్లు ఉన్నాయి.

**యాంటీబయాటిక్స్ ఎలా పని చేస్తాయి?** యాంటీబయాటిక్స్ బ్యాక్టీరియాను చంపుతాయి లేదా వాటి పెరుగుదల, పునరుత్పత్తిని నిరోధిస్తాయి. వివిధ రకాల యాంటీబయాటిక్స్ ఉన్నాయి. మీ బిడ్డకు యాంటీబయాటిక్ అవసరమైతే, మీ వైద్యుడు నిర్దిష్ట ఇన్ఫెక్షన్ కోసం తగినదాన్ని ఎంచుకుంటారు.

కొన్ని బ్యాక్టీరియా యాంటీబయాటిక్స్‌కు "నిరోధకత" కలిగి ఉంటుంది. అంటే ఇన్ఫెక్షన్‌ని నయం చేయడం లేదా నివారించడం ఔషధానికి మరింత కష్టతరం చేసే విధంగా బ్యాక్టీరియా మారిందని అర్థం. సాధారణ యాంటీబయాటిక్స్‌తో సంక్రమణకు చికిత్స చేయలేనప్పుడు కొన్నిసార్లు యాంటీబయాటిక్‌లను ఉపయోగిస్తారు. కానీ యాంటీబయాటిక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా దుష్ప్రభావాలు కలిగి ఉంటాయి.

**మీరు యాంటీబయాటిక్స్ ఎలా ఉపయోగించవచ్చు?** బాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి పిల్లలకు యాంటీబయాటిక్స్ తీసుకోవాలి. జలుబు వైరస్‌ల వల్ల వస్తుంది. యాంటీబయాటిక్స్ చికిత్స చేయకూడదు. మీ బిడ్డకు వైరస్ లేదా బ్యాక్టీరియా వల్ల ఇన్ఫెక్షన్ వచ్చిందని, యాంటీబయాటిక్స్ అవసరమా అని మీ వైద్యుడిని అడగడం సరైంది.

**వీటిని గుర్తుంచుకోండి:** -మీ బిడ్డ అనారోగ్యంతో ఉంటే, వైద్యుడిని సందర్శించడం ఉత్తమం. ఆ విధంగా, పిల్లల వైద్యుడు మందుల వినియోగ రికార్డులన్నీ ఒకే చోట ఉన్నాయి. వీలైనంత వరకు క్లినిక్ వెళ్లడం మానుకోండి.

డాక్టర్ మీ బిడ్డకు యాంటీబయాటిక్స్ సూచించినట్లయితే, సూచనలను ఖచ్చితంగా పాటించండి. కొన్ని రకాల ఇన్ఫెక్షన్‌లు చికిత్సకు తక్కువ సమయం పట్టవచ్చు కాబట్టి మీ బిడ్డ ఎంత సమయం తీసుకోవాలో వైద్యునితో చర్చించండి.

ఇతరులకు సూచించిన యాంటీబయాటిక్స్ ఎప్పుడూ ఉపయోగించవద్దు.

మునుపటి అనారోగ్యం నుండి మిగిలిపోయిన యాంటీబయాటిక్స్ ఎప్పుడూ ఉపయోగించవద్దు. మీరు ఇంట్లో ఉపయోగించని యాంటీబయాటిక్స్ కలిగి ఉంటే, వాటిని ఉపయోగించవద్దు

మీ బిడ్డకు రోగనిరోధక శక్తి ఉందని నిర్ధారించుకోండి. న్యుమోకాకల్ వ్యాక్సిన్, యాంటీబయాటిక్స్ వంటి ఇమ్యునైజేషన్లు కొన్ని వ్యాధులను నిరోధించడంలో సహాయపడతాయి. టీకాలు చికెన్‌పాక్స్ , ఇన్‌ఫ్లుఎంజా వంటి అనేక తీవ్రమైన వైరస్‌లను నిరోధించగలవు.

# మెరిసే, శుభ్రమైన దంతాల కోసం ఇలా చేయండి



రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలి. ఫ్లోరైడ్ ఉండే టూత్ పేస్టుతో బ్రషింగ్ చేసుకుంటే ఇంకా మంచిది. ఉదయంతో పాటు రాత్రి పడుకునే ముందు కూడా బ్రషింగ్ చేసుకుంటే దంతాలు తెల్లగా మెరుస్తూ ఉంటాయి. అలాగే దంతాల్లో పుప్పి రాకుండా ఉండటం కోసం పళ్ల మధ్య చిక్కుకున్న ఆహారాన్ని తొలగిస్తూ రోజుకొకసారి ఫాసిల్ చేస్తూ ఉండాలి.

**పంచధార వినియోగం తగ్గించాలి :** పంచధార కలిపిన ఆహార పదార్థాలు తినడం తగ్గించాలి. అలాగే ఎసిడిక్ ఫుడ్స్ తో పాటు కూల్ డ్రింక్స్ కూడా నివారించాలి. ఎందుకంటే ఈ తరహా ఆహారాలు లేదా పానియాలకు దంతాలపై ఉండే ఎనామిల్ పొరను తొలగించే గుణం ఉంటుంది. దంతాలపై ఎనామిల్ పొర లేచిపోతే.. మీ దంతాలు తెల్లటి మెరిసే రంగును కోల్పోవడంతో పాటు అందవిహీనంగా మారిపోతాయి.

**ఆహారం తిన్న వెంటనే..** ఆహారం తిన్న వెంటనే శుభ్రంగా పుక్కిలించి ఉమ్మి వేయడం మర్చిపోవద్దు. లేదంటే పళ్ల మధ్య చిక్కుకున్న ఆహార పదార్థాల వల్ల దుర్వాసన రావడంతో పాటు పుప్పి పళ్లుగా మారి దంతాలు సహజ కాంతిని కోల్పోతాయి. అంతేకాకుండా కొన్ని సందర్భాల్లో చివరకు దంతాలను తొలగించే వరకు కూడా వెళ్తుంది.

**చూయింగ్ గమ్ తినే అలవాటు ఉన్న వారికి..** చూయింగ్ గమ్ తినే అలవాటు ఉన్న వారు షుగర్‌లెస్ చూయింగ్ గమ్‌నే ప్రిఫర్ చేయాలి. అది కూడా ఆహారం తిన్న తరువాతనే షుగర్‌లెస్ చూయింగ్ గమ్ ప్రిఫర్ చేయాలి. షుగర్‌తో తయారైన చూయింగ్ గమ్ దంతాలపై దుష్ప్రభావం చూపిస్తుంది.

**తగినన్ని నీళ్లు తాగాలి :** రోజుకు తగినన్నీ నీళ్లు తాగాలి. అలా చేయడం వల్ల నోటిలో తడి ఆరకుండా ఉండటంతో పాటు మీ దంతాల ఆరోగ్యం కూడా కాపాడుకున్న వాళ్లు అవుతారు.

**ఫైబర్ ఫుడ్ తినాలి :** యాపిల్స్, క్యారట్స్, బీట్‌రూట్ లాంటి ఫైబర్ అధికంగా ఉండే ఫుడ్ తినడం వల్ల దంతాలు శుభ్రం అవుతాయి.

**స్ట్రా ఉపయోగించాలి..** కొన్నిరకాల పానియాలు దంతాల ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. మరీ ముఖ్యంగా పంచధార కలిసి పానియాలు దంతాల ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే అలాంటి పానియాలు తీసుకునేటప్పుడు స్ట్రా ఉపయోగించడం ఉత్తమం.

**స్మోకింగ్ మానేయాలి:** స్మోకింగ్ అలవాటు అనేది కేవలం ఆరోగ్యానికే కాదు.. దంతాలకు కూడా మంచిది కాదు. పొగ తాగడం వల్ల దంతాలు వాటి జీవం కోల్పోతాయి.

**తరచుగా డెంటిస్ట్ ని సంప్రదించాలి:** దంతాలకు ఏదైనా సమస్య ఏర్పడితే అది అంత సులువుగా తెలియదు. ఒకవేళ దంతాల్లో నొప్పి ఉంటే తప్ప తెలిసే అవకాశం ఉండదు. ముఖ్యంగా దంతాల లోపలి భాగంలో వచ్చే పుప్పి తెలిసే ఛాన్స్ అంతగా ఉండదు. అందుకే తరచుగా డెంటిస్టుని సంప్రదించడం వల్ల ఏదైనా సమస్యలు ఉంటే సకాలంలో స్పందించి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్య పెద్దది కాక ముందే చెక్ పెట్టొచ్చు.

ఆయిల్ పుల్లింగ్ అనేది మన దేశంలో అనాదిగా వస్తున్న ఆయుర్వేదిక్ పద్ధతి. రోజూ ఉదయాన్నే ఒక టేబుల్ స్పూన్ ఆయిల్ తీసుకుని ఆయిల్ పుల్లింగ్ చేయడం ద్వారా దంతాలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటాయి.

## ఏషియన్ పోటీలలో స్వర్ణ పథకం సాధించిన జ్యోత్స్నను అభినందించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కేరళ లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు లో భారత దేశం తరపున అనకాపల్లి జిల్లా గవరపాలెం, అగ్గి మర్రి చెట్టు ప్రాంత నివాసి కుమారి ఆడారి జ్యోత్స్న పాల్గొని స్వర్ణ పథకం సాధించారు. ఇంటర్మీడియేట్ చదువుతూ స్థానిక వెల్చుల వీధి ,శ్రీ రాందేవ్ జిమ్ లో జి.నీలా వద్ద శిక్షణ పొందుతూ ఏషియన్ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ని కలవగా, రత్నాకర్ జ్యోత్స్న ను అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూఈ విజయం అనకాపల్లి కే గర్వకారణం అని,చిన్న వయస్సు లో నీ విజయం ఎందరికో ఆదర్శం కావాలని ,ఇలాంటి విజయాలతో ప్రపంచ స్థాయి పోటీలలో పాల్గొనే అర్హత సాధించేలా పట్టుదల తో సాధన చేయాలని అందుకు నా వంతు సహకారం కూడా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిలపరిశెట్టి బాబి, కొణతాల భాస్కరరావు పాల్గొన్నారు.

## సైబర్ నో చెప్పిన షాకింగ్ నిజం



కాలం మారింది. ఇప్పుడు యుద్ధం చేసే తీరుతెన్నులు మారిపోయాయి. యుద్ధం అంటే.. తలలు తెగటం.. రక్తం కారటం.. ఆస్తుల విధ్వంసం.. ఇవి మాత్రమే అనుకుంటే తప్పులో కాలేసినట్లే. కంటికి కనిపించకుండా జరిగే దాడి తో కళ్లు తెరిచి చూసే సరికి వ్యవస్థల్ని కుప్పకూలేలా చేయటం.. భారీ గా ఆర్థిక నష్టం వాటిల్లేలా చేసేయటం లాంటివెన్నో. నిజానికి ఈ దాడుల కు పాల్పడే వారికి.. దాడికి గురయ్యే లక్ష్యానికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఏమీ లేకపోవచ్చు. చిన్న చిన్న కారణాలు కూడా.. భారీ సైబర్ దాడుల కు కారణంగా మారుతుంటాయి. అందుకు నిలువెత్తు నిదర్శనంగా అంతర్జాతీయ సంస్థ సైబర్ నో సంస్థ ఒక షాకింగ్ నిజాన్ని వెల్లడించింది.

ఉక్రెయిన్ - రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో అనేక సైబర్ నేరగాళ్ల గ్రూపులు యాక్టివ్ గా మారటం.. తాము మద్దతు ఇస్తున్న దేశం తరపున పోరు చేయటం.. తమ ప్రత్యర్థికి మద్దతు ఇచ్చే దేశాల్ని టార్గెట్ చేసి.. వారి సైబర్ వ్యవస్థల మీద దాడికి దిగి.. వారిని తీవ్రంగా నష్టపోయేలా చేయటం లాంటివి చేస్తున్నారు. సదరు సంస్థ అధ్యయనం ప్రకారం దాదాపు190 గ్రూపులు ప్రపంచ దేశాల కు వార్నింగ్ ఇచ్చాయి. వీటిలో 160 గ్రూపులు భారత్ మీద గురి పెట్టినట్లుగా సైబర్ నో సంస్థ వెల్లడించింది. ఈ యుద్ధంలో భారత్ ఏ దేశానికి మద్దతు ఇస్తే.. రెండో దేశానికి మద్దతు ఇచ్చే గ్రూపు దాడి చేయాలన్నది ఆలోచన. అయితే.. ఈ వ్యవహారంలో భారత్ తటస్థంగా ఉండటం తెలిసిందే.

దీంతో.. హ్యాక్టివిస్ట్ లు కామ్ గా ఉండిపోయారని చెబుతున్నారు. ఉక్రెయిన్ -రష్యా మధ్య జరుగుతున్న పోరులో మొత్తం 160 హ్యాక్టివిస్ట్ గ్రూపుల్లో 80 రష్యాకు మద్దతు ఇస్తున్నట్లు చెబుతున్నారు. తమ ఉనికిని చాటేందుకు రంగంలోకి దిగే సైబర్ నేరగాళ్లు.. భారీ ఎత్తున దాడుల కు దిగుతున్నారు. ఇలాంటి వారిలో ప్రముఖంగా అనానిమస్ సూడాన్.. హ్యాక్టివిస్ట్ రష్యా.. డ్రాగన్ ఫోర్స్ మలేసియా.. ఇలా చెప్పుకుంటే బోలెడన్ని గ్రూపులు ఉన్నట్లుగా చెప్పాలి. వీటి టార్గెట్ భారత్ మాత్రమే కాదు.. అనేక డెవలపింగ్ కంట్రీలుగా చెబుతారు.

బీజేపీ ఎంపీ సుపుర్ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో హ్యాక్టివిస్టులు ఒక్కసారిగా సైబర్ దండయాత్ర ను మన దేశం మీద చెసినట్లుగా చెబుతున్నారు. ఈ సమయంలో ప్రభుత్వ వెబ్ సైట్ల ను టార్గెట్ చేసి.. ఉక్కిరిబిక్కిరి చేయగా.. సాయం కోసం ఇంటర్ పోల్ ను అడగాల్సి వచ్చినట్లు చెబుతున్నారు. అప్పట్లోభారత్ కు వ్యతిరేకంగా డ్రాగన్ ఫోర్స్ మలేషియా.. హ్యాక్టివిస్టు ఇండోనేషియా అనే రెండు హ్యాకర్ గ్రూపులు రంగం లోకి దిగాయి.

సుపూర్ వ్యాఖ్యల కు నిరసనగా ఈ దాడిలో పాల్గొనాలని ఈ రెండు గ్రూపుల నిర్వాహకులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఒక వర్గం హ్యాకర్లను కోరటంతో దాదాపు 2 వేల వెబ్ సైట్ల పై ఈ రెండు గ్రూపులు టార్గెట్ చేయటమే కాదు.. ఇతరులు సైతం దాడుల కు దిగేలా పురిగొల్పటం గమనార్హం.అందుకు అవసరమైన సమాచారాన్ని డార్క్ వెబ్ ద్వారా అందించినట్లుగాచెబుతున్నారు. మరికొందరు సోషల్ మీడియా సాయాన్ని తీసుకొని.. సమాచారాన్నిషేర్ చేసినట్లుగా తెలుస్తోంది.

ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాలంటే సైబర్ సెక్యూరిటీ కి ఇచ్చే ప్రాధాన్యం.. బడ్జెట్ పెరగాల్సి ఉంది. పటిష్టమైన ఫైర్ వాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది. వీరంతా ప్రధానంగా డిసస్ట్రిబి డిస్ట్రిబ్యూటెడ్ డినైల్ఆఫ సర్వీసెస్ విధానంలో దాడికి పాల్పడుతున్నారు. ప్రత్యేక ప్రోగ్రామింగ్ సాయంతో కొన్ని లక్షల హిట్స్ తాము టార్గెట్ చేసుకున్న వెబ్ సైట్ కు వచ్చేలా చేసి.. విపరీతమైన ఒత్తిడి ని సైట్ మీద పెట్టి.. దాన్ని తట్టుకోలేక సర్వర్ కుప్పకూలేలా చేస్తారని చెబుతున్నారు. సో.. యుద్ధం చేసే లెక్కలు మారాయి. అందుకు తగ్గట్లు మనం కూడా మరింత వేగంగా మారాల్సిన పరిస్థితులు వచ్చేసినట్లే.

## విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలతో రైతుకు ధీమా, భరోసా

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** దేశంలో ఎక్కడాలేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి, వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తూ రైతులకు ధీమా, భరోసా కల్పిస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. శుక్రవారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ) మైదానంలో వైఎస్సార్ యంత్ర సేవా పథకం మెగా మేళా-2 కింద రైతు గ్రూపులకు ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లు, ఇతర యంత్ర పరికరాలను అందించే జిల్లాస్థాయి కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుంటూరులో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్‌కుమార్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద రూ. 4.16 కోట్ల రాయితీ సొమ్ము మెగాచెక్‌ను రైతులకు అందించారు. అనంతరం జెండా ఊపి ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను ప్రారంభించి.. రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతు సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో కృషిచేశారని.. ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదే బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. పంటసాగులో రైతు వేసే ప్రతి అడుగులోనూ ప్రభుత్వం తోడుగా ఉంటోందని.. వైఎస్సార్ యంత్రసేవా పథకంతో పెట్టుబడి తగ్గి రైతులు అధిక లాభం పొందేందుకు అవకాశముంటుందని అన్నారు. శాసనసభ్యులు కన్నబాబు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి వివిధ పథకాలు రూపుదిద్దుకున్నాయని , ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

**సాగును లాభసాటిగా మార్చేందుకే: కలెక్టర్ కృతికా శుక్లా**

కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ వైఎస్సార్ యంత్రసేవా పథకం కింద మెగామేళా-2ను ఏర్పాటుచేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెగామేళా-2లో భాగంగా కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాల రైతు గ్రూపులకు రూ. 5.91 కోట్ల విలువైన 75 ట్రాక్టర్లను రూ. 2.29 కోట్ల రాయితీతో అందించినట్లు తెలిపారు. అదే విధంగా రూ. 1.25 కోట్ల విలువైన అయిదు కంబైన్డ్ హార్వెస్టర్లను రూ. 44 లక్షల రాయితీతోనూ రూ. 4.61 కోట్ల విలువైన 230 వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను రూ. 1.42 కోట్ల రాయితీతో అందించినట్లు వివరించారు. ఒక్కో రైతు బృందానికి యంత్ర పరికరాలను 40 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం, 10 శాతం రైతు గ్రూప్ వాటాతో ప్రభుత్వం అందిస్తోందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాల ప్రయోజనాలు కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాల ద్వారా గ్రామాల్లోని అందరి రైతులకు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) పరిధిలో సీహెచ్‌సీలను ఏర్పాటుచేసినట్లు వివరించారు. కూలీల కొరత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సాగుపరంగా ఎదురవుతున్న సమస్యల నుంచి రైతును గట్టెక్కించేందుకు, డబ్బును, సమయాన్ని ఆదా చేసి.. సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ యంత్రసేవ పథకాన్ని ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలుచేస్తోందని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి విప్లవాత్మక విధానాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్, నవంబర్‌లోని తుపాన్లకు, భారీ వర్షాలకు పంట దొరక్కుండా ముందుగానే అంటే గతేడాది నుంచి జూన్ 1నే కాలువలకు నీరు విడుదల చేయడం జరుగుతోందన్నారు. జూన్ 1వ తేదీన కాలువలకు నీరువిడుదల చేయడం వల్ల గతేడాది ఖరీఫ్‌కు సంబంధించి దాదాపు 35 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లకుండా కాపాడుకోగలిగామని వివరించారు. అదే విధంగా ముందుగానే నీటి విడుదలతో మూడో పంటకు కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. రైతులను ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మెట్ట ప్రాంతంలో చిరు ధాన్యాల సాగును కూడా ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు.

**రైతుకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం: శాసనసభ్యులు కురసాల కన్నబాబు**



కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మానవ వనరులు చాలా ముఖ్యమైనవని.. కూలీల కొరతను అధిగమించి సాగును లాభసాటిగా మార్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి రైతుల పక్షపాతిగా వైఎస్సార్ యంత్రసేవా పథకాన్ని అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్‌బీకేలకు అనుసంధానంగా కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లు, ఇతర యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో వ్యవసాయ యాంత్రీకరణ అవసరం ఏంటనేది బాగా తెలిసిందని.. అప్పట్లో బయటి రాష్ట్రాల నుంచి హార్వెస్టర్లను తీసుకొచ్చి వినియోగించినట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితి రాకూడదనే గొప్ప ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా 40 శాతం రాయితీతో ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను అందించడం జరుగుతోందన్నారు. గతంలో ఎప్పుడులేని విధంగా ఇప్పుడు రైతులకు మేలు జరుగుతోందన్నారు. గ్రామాల్లో గ్రామీణ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, పశు సంవర్ధక సహాయకులు.. నైపుణ్యమున్న సిబ్బందిని నియమించి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సహాయసహకారాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, పశు సంవర్ధక అధికారి డా. ఎస్.సూర్యప్రకాష్‌రావు, కాకినాడ రూరల్ జెడ్‌పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులు తదితరులు హాజరయ్యారు.

## శంషాబాద్- విశాఖపట్నం వయా విజయవాడ



తెలుగు రాష్ట్రాల్లో కీలక రైల్వే ప్రాజెక్టులకు బీజం పడింది. ప్రతిపాదిత శంషాబాద్- విజయవాడ- విశాఖపట్నం, కర్నూలు- విజయవాడ సూపర్‌ఫాస్ట్ రైల్వే లైన్ల కోసం పెట్ (ప్రిలిమినరీ ఇంజినీరింగ్ అండ్ ట్రాఫిక్) సర్వే చేపట్టేందుకు రైల్వే బోర్డు తాజాగా అనుమతిచ్చింది. ప్రక్రియ పూర్తయ్యాక ఈ ప్రాజెక్టుల మంజూరుపై రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంటుంది. ఇవి కార్యరూపం దాలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రైలు ప్రయాణం మరింత వేగవంతం అవుతుంది. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ప్రతిపాదిత ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని వివరించారు.

**ఇప్పటికే గుత్తేదారు ఎంపిక..**

తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన రైల్వే రూట్ల సామర్థ్యం ప్రస్తుతం 110 నుంచి 150 కిమీలోపే ఉంది. శంషాబాద్- విజయవాడ- విశాఖపట్నం, కర్నూలు- విజయవాడ మధ్య గంటకు 220 కిమీ గరిష్ఠ వేగం (సెమీ హైస్పీడ్)తో రైళ్లను నడిపేందుకు నూతన మార్గాల్ని నిర్మించాలన్నది రైల్వే శాఖ ఆలోచన. ఇందుకు ఆయా రూట్లను ఏయే ప్రాంతాల మీదుగా అలైన్‌మెంట్ చేయాలనే అంశానికి సంబంధించి పెట్ సర్వేకు ద.మ.రైల్వే కొద్దిరోజుల క్రితం గుత్తేదారును సైతం ఎంపిక చేసింది. సంబంధిత ప్రతిపాదనలకు రైల్వేబోర్డు ప్రస్తుతం ఆమోదం తెలిపింది. సదరు గుత్తేదారు ఆరు నెలల్లో నివేదిక ఇవ్వనున్నారు.

**వందేభారత్ రైళ్లను దృష్టిలో పెట్టుకుని..**

కొన్ని రూట్లు మినహా.. దేశంలో ప్రధాన రైల్వే లైన్ల గరిష్ఠ సామర్థ్యం 130 కి.మీ. మాత్రమే ఉంది. రైల్వేశాఖ కొత్తగా ప్రవేశపెడుతున్న వందేభారత్ రైళ్ల వేగ సామర్థ్యం 180 కిమీ కాగా.. త్వరలో ఉత్పత్తి మొదలుకానున్న వందేభారత్ స్లీపర్ కోచ్‌లను 200 కిమీ వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేశారు. ద.మ.రైల్వే జోన్ పరిధిలో, తెలుగు రాష్ట్రాల మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో వందేభారత్ రైళ్లు నడిపేందుకు రైల్వేశాఖ సిద్ధమవుతోంది. శతాబ్ది, దురంతో రైళ్ల స్థానంలో క్రమంగా వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదిత నూతన కారిడార్లను 220 కిమీ సామర్థ్యంతో నిర్మించేందుకు రైల్వేశాఖ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 3వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జిల్లాలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు గావించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుండి 10వ తేదీ వరకు (తేది 4-6-23 ఆదివారం మినహాయించి) మిగిలిన రోజుల్లో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు (సింగిల్ సెషన్)ముగ్గురు లైజన్ అధికారుల పర్యవేక్షణలో ఆంధ్రాయూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ మూడు బ్లాకుల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు 1283మంది అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి రెండుగంటలు ముందుగా మాత్రమే పరీక్షా కేంద్రం తెరవబడుతుందని, అనంతరం పరీక్ష ప్రారంభమగు 10 నిమిషాలకు ముందు వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశ అనుమతి ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, డిజిటల్ పరికరాలు వంటివి అనుమతించ బడవన్నారు. మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని విధిగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతీ ఒక్క పరీక్ష హాలులో గోడ గడియారం అమర్చాలన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు, మంచినీరు సదుపాయం ఏర్పాటు చేయాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడి సిఎల్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్ డి సి జె.వి.ఎస్.ఎస్.రామ్మోహన్ రావు, ఎస్.వెంకటేశ్వర్లు, డీఎస్ఓ జ.సూర్యప్రకాశరావు, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ ఎ.నరసింహారావు, డిప్యూటీ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జికే ప్రసూన, ఎ.పి.పి.ఎస్.సి సెక్షన్ ఆఫీసర్లు, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెన్నై ఎయిర్ పోర్టులో విమానాల పార్కింగ్ కు కొత్త టెక్నాలజీ




చెన్నైలోని మీనంబాక్కం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయ్యే విమానాలు పార్కింగ్ చేసుకోవటానికి వీలుగా సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటివరకు అమలు చేస్తున్న విధానానికి బదులుగా ఈ కొత్త విధానాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్నారు. రన్ వే మీద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరికరాల్లోని సిగ్నల్ లైట్ల ద్వారా విమానాలు తాము పార్కింగ్ చేయాల్సిన ప్రాంతాల్ని ఇట్టే గుర్తించేలా ఈ విధానాన్ని సిద్ధం చేశారు.

చెన్నై ఎయిర్ పోర్టులో విమానాల్ని పార్కింగ్ చేయటానికి వందకు పైగా ప్రాంతాలు ఉంటే.. వీటిల్లో 95 ప్రాంతాల్లో మాత్రమే విమానాల్ని పార్కింగ్ చేసేందుకు అనుమతిస్తారు. ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానంలో.. విమానాలు రన్ వే మీద ల్యాండ్ అయ్యాక.. టాక్సీ వే రహదారికి వస్తాయి. ఆ తర్వాత విమానాల్ని పార్కింగ్ ప్రదేశానికి చేరతాయి.

అయితే.. రన్ వే నుంచి విమానాల్ని పార్కింగ్ ప్రాంతాలకు చేర్చేందుకు ఎయిర్ పోర్టు గ్రౌండింగ్ సిబ్బంది సాయపడతారు. సిబ్బంది తమ చేతులతోసిగ్నల్ లైట్లు పట్టుకొని సైగలు చేస్తారు. వారి సాయంతో పార్కింగ్ ప్రదేశానికి చేరతారు.

విడిరోజుల్లో ఇలాంటి పనులు చేయటానికి ఇబ్బంది లేకున్నా.. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో మాత్రం పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాలు.. తుపానుల సందర్భంగా సిబ్బంది పని చేయటం సాయం కష్టంగా మారుతోంది.

కొత్త విధానంలో విదేశాల్లో అమలు చేస్తున్న అడ్వాన్స్ విజువల్ టేకింగ్ గైడెన్స్ సిస్టమ్ పరికరాలు అమర్చారు. ఇటీవల ఈ తరహా పరికరాలు దాదాపు 50కు పైగా అమర్చారు. మూడు రోజుల క్రితం పరీక్షించి.. అంతా సరిగా ఉందని నిర్ణయించిన తర్వాత అమల్లోకి తీసుకొచ్చారు.

రన్ వే నుంచి టాక్సీ వేకు చేరిన తర్వాత పైలెట్లు 60 మీటర్ల దూరంలో కాక్ పిట్ కు సమానమైన ఎత్తులో సిగ్నల్స్ ను ఏర్పాటు చేస్తారు. వీటి ఆధారంగా విమానాల్ని పార్కింగ్ ప్రదేశాలకు సులువుగా చేర్చే వీలుంది. ఒకవేళ.. విమానాలు సిగ్నల్స్ కు భిన్నంగా వెళుతుంటే మాత్రం వెంటనే.. పెద్ద శబ్ధంతో అలెర్టు చేస్తాయి. దీంతో.. పైలెట్లు తప్పు దారిలో వెళ్లకుండా నియంత్రిస్తాయి.

## హిందూ సామ్రాజ్య దినోత్సవం

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ రామాలయం లో శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ పరిరక్షణకు ఎంతో కృషిచేసి హిందువులను అందరిని ఒక తాటిపైకి తీర్చుకొచ్చి హిందూ ధర్మం కోసం గట్టి పునాది వేశారు. అటువంటి మహావీరుడు చేసిన కృషి వల్ల హిందూ ధర్మం కోసం ప్రతి వ్యక్తి తనకున్నంత సమయంలో ధర్మ పరిరక్షణ కోసం ధర్మాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి యువకులు ధర్మం కోసం పనిచేయాలని అన్నారు. హిందువులందరూ తనకున్న సమయంలో కొంత సమయాన్ని మన హిందూ ధర్మం కోసం సమయాన్ని ఇచ్చి, మరికొందరు తనవంతు సహాయాన్ని అందుకోవాలని కోరారు . దేవాలయ కేంద్రంగా ప్రతి పౌర్ణానికి సామూహిక హారతి వారం, వారం భజన ఏకాదశి రోజున నగర సంకీర్తన ( భగవంతుని పల్లకి లో ఊరేగించడం) భగవంతుడు గ్రామాల్లో ఊరేగించడం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు రెడ్డి రవణమ్మ, పార్వతి,నూకాలమ్మ, పైల పోతి నాయుడు, బొడ్డు అచ్చిబాబు, బొడ్డు గంగరాజు, పరవాడ లోవరాజు, వానపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజాపిత బ్రహ్మకుమారి సేవలు అమోఘమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. ఆమె మూడవ జోన్ పరిధిలోని ఎంవిపి కాలనీ సెక్టర్ -11లో ప్రజాపిత బ్రహ్మకుమారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సరస్వతి భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రజాపిత బ్రహ్మకుమారి తన ట్రస్ట్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని, అలాగే రూ.1. 60 కోట్లతో సరస్వతి భవనం నిర్ణయించేందుకు చర్యలు తీసుకున్నారని తద్వారా ఎంవిపి పరిసర ప్రాంత ప్రజలకు ఈ సరస్వతి భవనం ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యంగా జ్ఞానం యోగ లాంటివి ఈ సరస్వతి భవనంలో చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ ట్రస్ట్ కు విరాళాలు ఇచ్చినట్లయితే వారికి ఇన్కమ్ టాక్స్ 80 సి ద్వారా రాయితీ పొందవచ్చని తెలిపారు. ఇటువంటి మహోత్తర కార్యక్రమంలో భాగస్వామిని చేసినందుకు ప్రజాపిత బ్రహ్మకుమారి ఆమె సోదరి శాంతి మరియు ట్రస్ట్ సభ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ క్షేత్రంలో పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్ట లక్ష్మీ సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నమ్మాళ్వారు తిరు నక్షత్రం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు గావించారు .ధనలక్ష్మి దేవికి వేదమంత్రాల నడుమ అర్చన ,పంచామృత అభిషేకాలు ,ప్రత్యేక పూజలు దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా నిర్వహించారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ , ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం 59 లక్షల 50 వేలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయానికి హుండీ ద్వారా 59 లక్షల 50 వేల 664 రూపాయలు ఆదాయం లభించింది. ఏప్రిల్ 12 నుండి మే 31 వరకు 50 రోజులలో హుండీ ద్వారా ఆదాయం లభించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ తెలిపారు. అలాగే 26 గ్రాముల బంగారం ఒక కేజీ 850 గ్రాముల వెండి లభించింది అన్నారు. నూకాంబిక ఆలయ బేడా మండపంలో జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ బండారు ప్రసాద్, సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో కే శ్రీనివాసరావు తనిఖీదారు శ్రీధర్ పర్యవేక్షణలో జరిగింది. శ్రీవారి సేవా సభ్యులు, అర్చకులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచ్ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**విజయనగరం:** రైతు పెట్టేవానిగా ఉండాలని, చేయిచాచే వానిగా ఉండకూడదని భావించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏ సందర్భం లో కూడా రైతు ఇబ్బంది పడకూడదని రైతుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రైతును బలోపేతం చేయడానికి చిత్త శుద్ధి తో ప్రభుత్వం పై చేస్తోందని అన్నారు. కోట కూడలి లో శుక్రవారం యంత్ర సేవా పథకం రెండవ విడత క్రింద రైతులకు యంత్ర పరికరాలను అందజేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ యంత్ర పరికరాల పంపిణీ లో ప్రభుత్వం గ్రూప్ కు 40 శాతం సబ్సిడీని, 50 శాతం బ్యాంకు ఋణం గా అందజేస్తుందని, 10 శాతం మాత్రమే గ్రూప్ సభ్యులు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువకే బహిరంగ మార్కెట్ లో దొరికితే రైతు తీసుకోవచ్చని స్పష్టం చేసారు. దళారీ , అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారునికి చేరాలని, లబ్దిదారుకు మేలుజరగాలని భావించి తక్కువ ధరకే ప్రభుత్వం యంత్ర పరికరాలను అందిస్తోందని అన్నారు. గత ఏడాది మొదటి విడత యంత్ర పరికరాల పంపిణీ లో 310 గ్రూప్ లకు , 28.45 కోట్ల రూపాయల విలువైన పరికరాలను అందజేయడం జరిగిందని, ఇందులో 9.34 కోట్ల ను సబ్సిడీ గా అందజేయడం జరిగిందని తెలిపారు. నేడు 2వ విడత లో 184 సి.హెచ్.సి లకు 505 పలు రకాల యంత్ర పరికరాలను అందజేశారు. వీటిలో 123 రైతుకు ఉపయోగపడే 34 రోటావెటర్లు , 16 మల్టీ క్రాప్ త్రేషేర్స్, 22 మైజ్ షెల్లేర్స్ , 18 స్ప్రేయర్స్ , 48 పవర్ వీడర్స్ , 16 పేడి రీపర్స 351 ట్రాక్టర్ డ్రాన్ పరికరాలు ఉన్నాయి. మొత్తం యంత్ర పరికరాల విలువ 15.20 కోట్లు కాగా ఇందులో సబ్సిడీ రూపం లో 4.54 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్కును లబ్ది దారులకు అందజేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 15 లక్షల విలువైన యంత్ర పరికరాలను అందజేయడం జరుగుతోందని, దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు ఆర్.బి.కె ల ద్వారానే జరుగుతోందని తెలిపారు. జిల్లా లోని జలవనరుల ప్రాజెక్టులను, చెరువులను అభివృద్ధి చేసి రైతుకు సాగు నీరు అందించడమే కాకుండా గతంలో లేని విధంగా నిరంతర విద్యుత్ అందేలా చూసి ఆరు తడి పంటలు వేసుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతోందని అన్నారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగలో ప్రభుత్వం అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని , దీనివలన వ్యవసాయ సాగు సుళువు గా అవుతుందని అన్నారు. యంత్ర పరికరాల ధరలను పారదర్శకంగా ఆర్.బి.కె లలో ప్రదర్శించి, రైతులకు తక్కువ ధరలకే అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, ఈ ఏడాది 40 శాతం వరకు ఆర్.బి.కె ల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పురుగుమందుల పిచకారీ కోసం సి.హెచ్.సి ల ద్వారా శిక్షణ లు అందజేస్తామని, త్వరలో డ్రోన్ ల ద్వారా స్ప్రే చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎ.ఎ.బి సమావేశాల ద్వారా రైతుల సమస్యలకు అనేక పరిష్కారాలు లభిస్తున్నాయని, రైతుల కోరిక మేరకు విలువ ఆధారిత ప్రాజెక్టులైన కోల్డ్ స్టోరేజ్, గోడౌన్లు తదితర నిర్మాణాలకు సహకారం అందించడం జరుగుతోందన్నారు. రైతు పంటకు బహిరంగ మార్కెట్ లో తక్కువ ధర ఉన్నపుడు మద్దతు ధర ఇస్తూ పంటను కొనుగోలు చేసి ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.

శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఏ రాష్ట్రం లో లేని విధంగా మన రాష్ట్రం లో ప్రభుత్వం రైతుకు అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, డి సి ఎం ఎస్ ఛైర్పర్సన్ డా. భావన, డి సిసి బి చైర్మన్ చిన్న రాము నాయుడు, సహాయ కలెక్టర్ త్రివినాగ్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామ రావు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో భూ గర్భ జలాలు సంరక్షించుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాంకేతిక పరిజ్ఞానంతో వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంచుకునే దిశగా పనులు చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పథక సంచాలకులు (ఏపీడీ) జె.మణికుమార్ పిలుపునిచ్చారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 'వర్షపు నీటిని ఒడిసి పట్టండి' అంశంపై జరిగిన మహిళా సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. భావితరాలకు నీటిని అందించే దిశగా కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు నిర్వహించాలన్నారు. నీటిని నిలువరించక పోతే భవిష్యత్ తరాలవారికి అనేక సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. నీటి సంరక్షణ పనులు సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించాలని, ఉపాధి హామీ నిధులను వినియోగించుకోవాలన్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా వాతావరణ కాలుష్యం వల్ల రాను రాను నీటి సాంద్రత తగ్గుతుందని ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ అప్రమత్తమై నీటిని వృథా కాకుండా చూడాలని కోరారు. వర్షం నీటిని ఒడిసి పట్టడానికి వీలు కల్పించే విధంగా భవన నిర్మాణ డిజైన్లను సిద్ధం చేయడాన్ని తప్పనిసరి చేస్తూ రూపొందిన నూతన భవన నిర్మాణ చట్టాలను అమలు చేసుకోవాలన్నారు.

నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ జల సంరక్షణ, వర్షం నీటి సంరక్షణ, శుద్ధి చేసిన వ్యర్థ జలాలను తిరిగి వినియోగించడం, వనరుల పునరుజ్జీవం, మొక్కలను నాటడం లాంటి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. . శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు కర్రి హనుమంతరావు, బొడ్డేడ జగ్గఅప్పారావు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భరోసా కాదు రైతు మోసం రైతు దగా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో రైతులకు జరుగుతుంది అన్యాయమైనవి జగన్ ప్రభుత్వం చేస్తుంది రైతు భరోసా కాదని రైతు మోసం రైతు దగాని పాలకొల్లు ఎమ్మెల్యే టిడిపి నాయకుడు నిమ్మల రామానాయుడు జగన్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. సామర్లకోట ఏడిబీ రోడ్ లోని ఒక పారిశ్రామికవేత్త ఇంట జరిగిన శుభ కార్యక్రమానికి హాజరయ్యేదుకు ఎమ్మెల్యే రామానాయుడు పెద్దాపురం నిమ్మకాయల చినరాజప్ప స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. గోదావరి జిల్లలో రైతులు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదని, ధాన్యం రైతుల నుంచి వేలాది రూపాయలు దోచుకుంటున్నారన్నారు. బస్తాకు 10 కిలోలు అదనంగా ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని, 75 కిలోలు బస్తాకు 10 కిలోలు ధాన్యం ఆధనంగా ఎందుకు ఇవ్వాలో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. జగన్ సాగు చేసేవా, దుక్కుదున్నావా ఎందుకు ఇవ్వాలి 10 కిలోల ధాన్యం అదనంగా అని ప్రశ్నించారు. ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదని రైతులకు పంట బీమా కట్టడం మర్చిపోయారని ఆరోపించారు. భీమాకట్టకపోవడం, మర్చిపోవడం అంటే రైతులను మర్చిపోవడమేనని రైతులను మర్చిపోయిన ప్రభుత్వానికి పాలించే అర్హత అధికారాలు లేవని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఆక్వా రైతులకు అర్థంలేని నిబంధనలు పెట్టి విద్యుత్ సబ్సిడీ ఎత్తివేసి వారిని క్రాప్ హాలిడే ప్రకటించేలా చేసారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు చేసుకునే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో ఉండటానికి జగన్ రెడ్డి కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా రైతులు పక్షపాతిగా ఉన్న చంద్రబాబు నాయుడు తిరిగి అధికారం లోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే జన 'క్షేమం'



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం లోనే జనం క్షేమంగా మనగలుగుతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక 83 వార్డులోని లక్ష్మీదేవి పేటలో కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేసి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. 83 వార్డులోని అన్నపూర్ణ బ్యాంకు రోడ్డు, మిరియాల కాలనీ కాలనీ మూడో వీధిలోని 76 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఆర్సీసీ కల్వర్టర్స్ నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు .

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలు జగన్మోహన్ రెడ్డి పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులు, పేదవారు సుదూర ప్రాంతాల్లోని ఆసుపత్రికి వెళ్ళ నక్కర్లేకుండా, ఇంటికి వైద్యులను పంపించే కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి చేపట్టారని, ఇది వేలాదిమందికి ప్రయోజనకారిగా ఉందని అని చెప్పారు.

అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామంటే దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహమే కారణమని అమర్నాథ్ అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, సంక్షేమ పథకాలను నిరాటంకంగా అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రజలు తిప్పి కొట్టాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వై సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరుకాని దస్తగిరి



**హైదరాబాద్:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో విచారణ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఉన్న ఐదుగురు నిందితులను సీబీఐ అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిని హాజరుపరిచారు. అయితే, వివేకా కేసులో కీలక నిందితుడు దస్తగిరి ఈరోజు కూడా కోర్టులో హాజరు కాలేదు. దీంతో, కోర్టు.. కేసు విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. వైఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సీబీఐ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి కోర్టు ఆదేశించింది. అనంతరం విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది.

## మాట ఇస్తే మడమ తిప్పని నేత కన్నబాబు: ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నమ్మిన వారి కోసం మాట ఇస్తే మడమ తిప్పని నేత మాజీ మంత్రి,రూరల్ ఎమ్మెల్యే మా కన్నబాబు అని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా 3వసారి వరుసగా ప్రమాణ స్వీకారం చేసిన గీసాల శ్రీను అన్నారు.నడకుదురు రూరల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రూరల్ జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ (కిట్టు)శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు అనుసూరి ప్రభాకర్, ముఖ్య అతిథులుగా విచ్చేసి చైర్మన్ గీసాల శ్రీనును దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి,పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికి కన్నబాబు న్యాయం చేస్తారు అనటానికి, బీసీలకు సముచితమైన స్థానం కల్పిస్తారు అనడానికి నిదర్శనం మళ్లీ మూడవసారి ఈ పదవి ఇవ్వటమేనని గుర్తు చేశారు. నూతన మార్కెట్ యార్డు డైరెక్టరుగా వాసంశెట్టి దుర్గా ప్రసన్న ప్రమాణస్వీకారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జాన్ ప్రభాకర్,మేడిశెట్టి లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు రామ దేవ్ చిన్న, మహిళా నేతలు నల్లరాణి శ్రీనివాస్, దైవ కృప, ఎంపీటీసీ ఊబ రాణి శ్రీనివాస్,పలివెల శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లింగమనేని రమేశ్ నివాసం జప్తు పిటీషన్‌పై ఈనెల 6న తీర్పు



**విజయవాడ:** తెదేపా అధినేత చంద్రబాబు అద్దెకు ఉంటున్న లింగమనేని రమేశ్ గెస్ట్ హౌస్ జప్తుపై ఏసీబీ కోర్టు మంగళవారం ఉత్తర్వులు ఇవ్వనుంది. లింగమనేని గెస్టహౌస్ జప్తుపై సీఐడీ వేసిన పిటిషన్‌పై విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. ఈనెల 6న నిర్ణయం వెల్లడిస్తామని తెలిపింది. ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న లింగమనేని రమేశ్ నివాసాన్ని అటాచ్ చేయాలంటూ ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇంటిని జప్తు చేసేందుకు అనుమతి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును ఈనెల 6కి వాయిదా వేసింది.

# కోరిక తీరిస్తే.. ఖర్చు భరిస్తానన్నాడు: బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్‌లో కీలక ఆరోపణలు



దిల్లీ: లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై దిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మహిళా అథ్లెట్లతో ఆయన దారుణంగా ప్రవర్తించారని, ఛాతీపై తాకడం, రెజ్లర్లతో అసభ్య పదజాలాన్ని ఉపయోగించి సంభాషించడం వంటివి చేసేవారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎఫ్ఐఆర్ కాపీలోని అంశాలను పలు జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి.

బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత అగ్రశ్రేణి రెజర్లు గత కొన్ని రోజులుగా దిల్లీలో ఆందోళన చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఏడుగురు మహిళా రెజర్లు ఆయనపై ఫిర్యాదులు చేయడంతో దిల్లీలోని కన్నౌట్‌ప్యాలెస్ పోలీసు స్టేషన్‌లో గత నెల రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆరుగురు మహిళా రెజర్లతో మొదటి ఎఫ్ఐఆర్, మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్‌ను ఏప్రిల్ 28న నమోదు చేశారు.

బ్రిజ్ భూషణ్ తమతో అత్యంత అనుచితమైన, దారుణమైన రీతిలో బెదిరింపులు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని రెజ్లర్లు ఆరోపించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆయనకు భయపడి మహిళా అథ్లెట్లు ఎప్పుడూ తమ గదుల్లో నుంచి బయటకు వచ్చినా బృందాలుగానే ఉండేవారట. "అయినప్పటికీ.. ఆయన మా బృందంలో నుంచి ఒకరిని వేరుగా తీసుకెళ్లి అభ్యంతరకర ప్రశ్నలు అడిగేవారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయేవాళ్లం" అని ఓ బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

"ఓ రోజు ఆయన నన్ను పిలిచి నా టీ-షర్ట్ లాగారు. శ్వాస ప్రక్రియను చెక్ చేస్తున్నానంటూ నా ఛాతీపై, పొట్టపై అభ్యంతరకరంగా తాకారు. ఓసారి నాకు తెలియని ఓ పదార్థాన్ని తీసుకొచ్చి తినమని చెప్పారు. దాని వల్ల ఫిట్‌గా ఉంటావని, ప్రదర్శన బాగా చేయొచ్చని చెప్పేవారు" అని మరో బాధితురాలు ఆరోపించింది. కోచ్ లేని సమయంలో తమ వద్దకు వచ్చి ఇలాగే అభ్యంతరకరంగా ప్రవర్తించేవారని అవార్డు గెలుచుకున్న ఓ రెజ్లర్ ఆరోపణలు చేశారు. "విదేశాల్లో జరిగిన పోటీల్లో నేను గాయపడ్డాను. అప్పుడు ఆయన (బ్రిజ్‌భూషణ్) నా వద్దకు వచ్చి.. తనతో సాన్నిహిత్యంగా ఉంటే ట్రీట్మెంట్ ఖర్చులన్నీ ఫెడరేషనే భరిస్తుందని చెప్పారు" అని మరో బాధితురాలు తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసింది. ఫొటో తీసుకుందామంటూ తనను బలవంతంగా గట్టిగా హగ్ చేసుకున్నారని మరో రెజర్ల్ ఆరోపించింది.

ఇక, రెజ్లింగ్ సమాఖ్య సెక్రటరీ వినోద్ తోమర్‌పైనా ఓ రెజ్లర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఓ సారి తాను దిల్లీలోని డబ్ల్యూఎఫ్ఐ కార్యాలయానికి వెళ్లినప్పుడు.. తోమర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. గదిలో అందర్నీ బయటకు పంపించి.. తనను బలవంతంగా ఆయనవైపు లాక్కొన్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాగా.. ఈ ఆరోపణలను బ్రిజ్‌భూషణ్ ఖండిస్తూనే ఉన్నారు. రెజ్లర్లు చేసిన ఆరోపణలు నిజమని తేలితే తాను ఉరేసుకోడానికైనా సిద్ధమేనని తెలిపారు. మరోవైపు, బ్రిజ్‌భూషణ్‌పై వచ్చిన ఆరోపణలపై త్వరలోనే తుది నివేదకను కోర్టులో సమర్పించేందుకు దిల్లీ పోలీసులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.


FORTUNE VIEW PVT. LTD.
JOIN US FOR AN EXCLUSIVE
SOFT LAUNCH
ON SUNDAY, 4th JUNE
LUNCH FOLLOWS
SCAN for Location
YOUR DREAM PLOT AWAITS AT
GREEN WOODS
JP DARGAH, KOTHUR
HMDA APPROVED LAYOUT · SPOT REGISTRATION · EXCLUSIVE DEALS & DISCOUNTS · LOAN FACILITIES

SVVC REDSANDAL & AGRO FARMS PRODUCER COMPANY LIMITED PRESENTS
సామూహిక వ్యవసాయం సమభాగం అనే నినాదంతో
Sreenivas 9885517467
ఎర్రచందనం చెట్లకి పుట్టినిల్లయిన నల్లమల, శేషాచలం ప్రాంతంలో సాగు
తక్కువ పెట్టుబడి · ఎక్కువ భూమి · అత్యధిక రాబడి.
★ ఒక పెట్టుబడితో 3 ఆదాయ మార్గాలు.★
1.భూమి విలువ పెరగడం. 2.ఎర్ర చందనం ద్వార ఆదాయం.
3.అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం
ప్రతి సంవత్సరము కౌలు ఇవ్వడం
OPENING OFFER 25 సెంట్లు, 100 ఎర్ర చందనం మొక్కలు ₹7,50,000/- ₹6,99,999/-

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Lawsons bay colony New/old flats for sale
NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.
Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

అద్భుతమైన కెరీర్ ప్లాన్
రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరు ఇవ్వలేని కమీషన్స్ +కార్ ఫండ్ +హౌస్ ఫండ్ +1 cr పర్సనల్ ఎక్సిడెంటల్ పాలసీ +10 లక్షల ఫ్యామిలీ హెల్త్ ఇన్సూరెన్స్ +నెలవారీ కిరాణా కిట్ +మంత్లీ ఫీల్డ్ అలవెన్స్ +ప్రతినెలా కార్ అలవెన్స్ +పండగలకి అలవెన్సెస్ +ఎర్రచందనం కటింగ్ చేసి అమ్మేటప్పుడు మార్కెటింగ్ చేసిన వాళ్లకు కూడ ప్రతి యూనిట్ పై "వాటా" ఇలా ఎన్నో రకాల బెనిఫిట్స్ కలవు.
OUR LAYOUT S AT PRAKASAM, NELLORE DIST.
OFFICE IN VIJAYAWADA
K ESTATE
9000378889
8374239993
Send your name, place for more details





Gensets available from 5KVA to 1MVA Kirlosker KOEL authorized project dealer across AP&Telangana. Ping for more information about price.
The Associate services (Navimuki Group)
Andhra&Telangana
/wa.me/919948013444

FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

PLOT FOR SALE
PADMANABHAM MAIN JUNCTION, [BOOGAPURAM AIRPORT LOCATION]
(EAST & WEST FACING PLOTS)
40FEET ROADS
PLOT SIZES :
30X45 = 150 SQ YARDS
TOTAL SIZES :
90X90 = 900 SQ YARDS
URGENT SALE 6PLOTS ONLY AVAILABLE
PER SQ YARDS : 5000 /- ONLY
9885093091

పాఠకులకు హెచ్చరిక
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
సెల్: 8186030813

THE ART OF LIVING
శ్రీ శ్రీ
పెరటితోటల పెంపకంపై శిక్షణాతరగతులు
తే 08-06-2023 ది నుండి
తే 10-06-2023 ది వరకు
ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు
వేదిక:
శ్రీ భాస్కర సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ కార్యాలయం
న్యూ కోలని, శ్రీకాకుళం
సెల్:9490566555
అధిక ఉత్పత్తి మరియు ఆసక్తికరమైన కోర్సు
పెరటితోటల పెంపకం,కూరగాయలు, ఆకుకూరలు వ్యవసాయంపై శిక్షణా తరగతులు ప్రారంభం
స్థానిక వనరులతో పెరటితోటల పెంపకంపై శిక్షణ, స్థిరమైన జీవనవిధానం
రిజిస్ట్రేషన్ తప్పనిసరి
aolt.in/699497
దార్లపూడి రవి
8639456848





శ్రీ లలితాదేవి
శ్రీశ్రీశ్రీ దక్షిణామూర్తి పరమహంస వ్యవస్థాపక పీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ అవ్యక్తానంద మహారాజ్ ద్వితీయ పీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ శివచిదానందభారతీస్వామి తృతీయ పీఠాధిపతి
ప్రస్తుత పీఠాధిపతి కుర్తాళం శంకరాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీమహాస్వామి వారు
కుర్తాళం శంకరాచార్యులు విశాఖ శ్రీ లలితాపీఠాధిపతులు జగద్గురువులు
శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీమహాస్వామి వారిచే
శ్రీ దశమహావిద్యల పై దివ్య భాషణామృతము
జూన్ 4వ తేదీనుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6.30 ని॥ కు
శ్రీ శక్తిపీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతీస్వామిని వారిచే
శ్రీ వారాహీ వైభవం ప్రవచన లహరి
జూన్ 9వ తేదీనుండి 11 వ తేదీ వరకు సాయంత్రం 6.30 ని॥ కు
భక్తులందరూ ఈ మహత్తరమైన కార్యక్రమములో పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందెరు గాక!
ఇట్లు
శ్రీ లలితాపీఠం. విశాఖపట్నం
Ph : 9849286779
లలితానగర్, విశాఖపట్నం-530 016, ఫోన్ : 0891 - 2751100

WANTED DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.